## ఇటు పెన్షన్ల హోరు!

# అటు వర్షం జోరు

**జోరు వానలో ఆగని పెన్షన్ల పండుగ**

**ప్రభుత్వ ఉద్యోగులకు ఇబ్బంది లేకుండా పెన్షన్ల పంపిణీ**

**పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న మండల టిడిపి నాయకులు**

**ఇది ప్రజా ప్రభుత్వం. పిఎస్కే మస్తాన్ షరీఫ్**





**బెల్లంకొండ ఆగస్టు 31 పెన్ పవర్**

మండల వ్యాప్తంగా పెన్షన్ల పంపిణీ జోరుగా కొనసాగుతోంది. (శనివారం) తెల్లవారుజామున పంపిణీ షురూ అవగా... 50 శాతానికి పైగా పెన్షన్లను సచివాలయాల సిబ్బంది అందచేశారు. వేకువజాము నుంచే మండల వ్యాప్తంగా పెన్షన్ల పంపిణీ ప్రారంభమైంది. గ్రామ, వార్డు సచివాలయ సిబ్బంది పెన్షన్ల పంపిణీ చేపట్టారు. జోరు వర్షంలోనూ టిడిపి రాష్ట్ర మైనార్టీ ఉపాధ్యక్షులు పిఎస్కే మస్తాన్ షరీఫ్ బెల్లంకొండ గ్రామ సర్పంచ్ జ్యోతి సముద్రం చంద్రాజుపాలెం టిడిపి బిసి సెల్ గంగాధర్ న్యూ చిట్యాల మాజీ సర్పంచ్ హనుమంతరావు నాయక్ సచివాలయాల సిబ్బంది ఇంటింటికీ వెళ్లి పెన్షన్ల పంపిణీ చేపట్టారు. 1 తేదీన ఆదివారం కావడంతో ప్రభుత్వం ఓ రోజు ముందుగానే పెన్షన్లను పంపిణీ చేస్తోంది.

**ఒకరోజు ముందుగానే ...:** ఈ సందర్భంగా పిఎస్కే మస్తాన్ షరీఫ్ మాట్లాడుతూ సెప్టెంబర్ మాసానికి సంబంధించిన 'ఎన్టీఆర్ భరోసా పింఛన్లు' ఒక రోజు ముందుగానే అంటే ఈ నెల 31నే కూటమి ప్రభుత్వం పంపిణీ చేస్తోంది. ఈ క్రమంలో శనివారం తెల్లవారుజామునే పలు ప్రాంతాల్లో పించన్ల పంపిణీని అధికారులు చేస్తున్నారు. రాష్ట్రంలో పింఛన్ల పండుగ ఒకరోజు ముందే వచ్చింది. ఒకప్పుడు వైసీపీ ప్రభుత్వం నెల వచ్చి రోజులు గడుస్తున్నా పంపిణీ చేసే పరిస్థితి ఉండేది కాదు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి పక్కాగా ఒకటో తారీఖు లేదంటే ఒకరోజు ముందుగానే పింఛన్లను పంపిణీ చేస్తుందన్నారు ఈ క్రమంలోనే సెప్టెంబర్ నెల పింఛన్లను ఒకరోజు ముందుగానే పంపిణీ చేస్తుండటంతో పింఛన్‌దారులు ఆనందంగా ఉన్నారు. సెప్టెంబర్ 1 ఆదివారం కావడం, ఆ రోజు ప్రభుత్వ ఉద్యోగులకు సెలవు దినం కావడంతో సీఎం చంద్రబాబు ఈ మేరకు నిర్ణయం తీసుకున్నారని ఉద్యోగుల సెలవుకు భంగం కలగకుండా, పెన్షన్‌దారులకు నగదు అందడం కోసం ఒకరోజు ఆలస్యం కాకుండా చర్యలు తీసుకున్నారు. అని అన్నారు ఈ కార్యక్రమంలో జానీ డీలర్ సుభాని (నాయుడు) పిచ్చయ్య చంద్రాజుపాలెం టిడిపి నాయకులు అధికారులు సచివాల సిబ్బంది పాల్గొన్నారు.

పెన్ పవర్
ప్రకాశం
బాపట్ల । నెల్లూరు

# ఇటు జ్వరాలు.. అటు ముసురు

**ఫీవర్లతో ఆసుపత్రులకు క్యూ కడుతున్న జనం -వ్యాధులు విజృంభిస్తున్న తరుణంలో వర్షాలు**

**పారిశుధ్యం లోపిస్తే సీజనల్ వ్యాధులు మరింతగా ప్రబలే ముప్పు**





**బ్యూరో పెన్ పవర్, ప్రకాశం, నెల్లూరు ఆగస్టు 31**

సలే వైరల్ జ్వరాలు విజృంభిస్తున్నాయి. ఏ గ్రామానికి వెళ్లినా పదుల సంఖ్యలో జర్వ పీడితులు మంచం పట్టి మూలుగుతున్నారు. ఎవరిని కదిపినా దగ్గు, జలుబు, జర్వం, టైఫాయిడ్ వంటి నొప్పులు అని చెబుతున్నారు. వారంతా అసుపత్రుల బాట పడుతున్నారు. ఏ అసుపత్రిలో చూసినా జ్వర పీడితులే అధికంగా ఉంటున్నారు. ఇలాంటి తరుణంలో బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం ప్రభావంతో ముసురు పట్టింది. మూడు రోజుల పాటు భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ ఇప్పటికే పేర్కొంది. శుక్రవారం ఉదయం నుంచి ఎడతెరిపి లేకుండా చినుకులు పడుతూనే ఉన్నాయి. ఇప్పటికే గ్రామాల్లో పారిశుధ్యం అంతంత మాత్రం. ఒక వైపు వ్యాధులు విజృంభిస్తున్న తరుణంలో పారి శుధ్యం క్షీణిస్తే మరిన్ని సమస్యలు తలెత్తే ముప్పు ఉంది. పల్లెల్లోనే కాదు, నెల్లూరు, ఒంగోలు నగరాలతో పాటు పలు పట్టణాలలో కలుషిత తాగునీటి సమస్య తీవ్రంగా ఉంది. పైప్ లైన్ల లీకేజీల వల్ల ఎక్కడికక్కడ తాగునీరు కలు షితం అవుతోంది. దీంతో పట్టణ వాసులు మరింత ఆందోళన చెందుతున్నారు. రోగుల్లో సగం మందికి జ్వరాలు ఆసుపత్రులకు వచ్చే రోజువారీ రోగుల్లో 30 శాతం మంది జ్వర పీడితులే ఉంటున్నారని వైద్యులు చెబుతున్నారు. ప్రతి ప్రభుత్వ ఆసుపత్రికి సగటున రోజుకు 250 నుం 300 మంది రోగులు వైద్యం కోసం వస్తున్నారు. వైద్యానికి సుమారు వంద మంది వస్తే వారిలో యాభై మంది వైరల్ జ్వర పీడితులే ఉంటున్నారు. వారిలో రోజుకు 10 నుంచి 15 మంది అసుపత్రిలో చేరుతున్నారు. ఇక ప్రైవేట్ వైద్యశాలకైతే వందల సంఖ్యలో చికిత్స కోసం వస్తున్నారు. ప్రైవేట్ హాస్పిటల్స్ రోగులతో కిటికీటలాడుతున్నాయి.

# వరద నీటిలో చిక్కుకున్న భక్తులు

**వెంటనే స్పందించిన గిద్దలూరు ఎమ్మెల్యే ఆశోక్ రెడ్డి**

**భక్తులను కాపాడాలని పోలీసు అధికారులను ఆదేశించిన గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల**







**గిద్దలూరు పెన్ పవర్ ఆగష్టు 31**

రాచర్ల మండలం, జేపి చెరువు గ్రామ సమీపంలోని నలమల్ల కీకారణ్యం లో వెలసిన శ్రీ నెమలిగుండ్ల రంగనాయక స్వామి ఆలయానికి శనివారం దర్శనం కోసం వచ్చిన దాదాపు 150 మంది భక్తులు వరదల్లో చిక్కుకున్నారు. జేపీ చెరువు గ్రామ సమీపంలోని గుండ్లకమ్మ వాగు గత రెండు రోజులుగా కురిసిన భారీ వర్షాలకు ఉద్రుతంగా ప్రవహిస్తుంది. దీంతో దాదాపు 150 మంది భక్తులు ఆలయం వద్ద నిలిచిపోయారు. సమాచారం తెలుసుకున్న గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి వెంటనే పోలీసు అధికారులకు ఫోన్ చేసి వెంటనే సహాయక చర్యల్లో పాల్గోని భక్తులను సురక్షితంగా కాపాడాలని ఆదేశించ్చారు రాచర్ల ఎస్సై పోలీసు యంత్రాంగం సంఘటన స్థలానికి చేరుకొని ట్రాక్టర్ ద్వారా భక్తులను సురక్షితంగా తరలించి భక్తులను సురక్షితంగా కాపాడారు. దాదాపు రెండు గంటలకు పైగా సహాయక చర్యలు చేపట్టి భక్తులను వరద ఉధృతి నుంచి కాపాడారు. ఈ సంఘటన పై వెంటనే స్పందించిన ఎమ్మెల్యే కు సహాయక చర్యల్లో పాల్గోని భక్తులను కాపాడిన పోలీసు యంత్రాంగానికి ప్రజలు ధన్యవాదములు తెలిపారు.

## దేవాలయ భూములను

# ఆక్రమణ చేస్తే చర్యలు తప్పు

**పెన్ పవర్ పామూరు ఆగస్టు 31**







దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి, దేవాదాయ శాఖ కమీషనర్ ఎస్ సత్యనారాయణ, జాయింట్ కమీషనర్ ( ల్యాండ్స్) చంద్ర శేఖర్ ఆజాద్ ఆదేశాల మేరకు డిప్యూటీ కమీషనర్ బొంతు మహేశ్వర రెడ్డి, అసిస్టెంట్ కమీషనర్ కె.జనార్ధన్ రెడ్డి, సూపరిండెంట్ శ్రీధర్ రెడ్డి పట్టణంలోని నెల్లూరు రోడ్డు, కందుకూరు రోడ్డు, ఇరువూరు రోడ్డు, వేంపాడు రెవెన్యూలో ఆక్రమణకు గురైన మదన వేణుగోపాలస్వామి, శ్రీ వల్లీ భుజంగేశ్వర స్వామి ఆలయ భూములను శనివారం పరిశీలించారు. ఆలయ భూములు, షాపుల ఆక్రమణపై ఆరా తీశారు. వెంటనే ఆక్రమదారుల పై చర్యలు తీసుకోవాలని, షాపుల అద్దెకు బహిరంగ వేలం నిర్వహించాలని ఈవో నర్సింహబాబు కు సూచించారు.దేవాలయాలకు ప్రభుత్వం నుండి వచ్చే భూ నష్టపరిహారం రెండు కోట్ల రూపాయలు దేవాలయ ఖాతాలో జమ అయ్యే విధంగా, అలాగే దేవాలయాలు భూములు అన్ని కూడా ఆన్లైన్ లో దేవుని పేరు మీద నమోదు చేయాలని తహసిల్దార్ రమణారావు ని కోరారు. దేవాలయ భూముల ఆక్రమణ చట్ట రిత్యా నేరమని అమ్మకాలు, కొనుగోళ్ళ జరిపి మోసపోవద్దని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో ఈవో గిరిరాజు నర్సింహబాబు, ఇన్స్పెక్టర్ సత్యనారాయణ, చైర్మన్ గుర్రం వెంకటేశ్వర్లు, ఆలయ సిబ్బంది, బజరంగ్ దళ్ సభ్యులు పాల్గొన్నారు.

# వృక్షో రక్షతి రక్షితః



**ప్రతీ ఒక్కరూ చెట్లను నాటాలి**

**మొక్కలు నాటడం కాదు వాటిని పరిరక్షించాలి**

**అడవుల రక్షించే బాధ్యత మనదే**

**అడవుల నరికితే అనర్థాలే**

**ప్రకృతే మనకు వరం ప్రకృతి మధ్య అహల్లాధకర జీవితం గడుపుదాం**

**పర్యావరణ పరిరక్షణ మన అందరీ బాధ్యత**

**వనమహోత్సవ కార్యక్రమంలో మొక్కలు నాటిన గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల**





**గిద్దలూరు పెన్ పవర్ ఆగస్టు 31**

వృక్షో రక్షతి రక్షితః చెట్లను మనం రక్షించబడితే అవి మనల్ని రక్షియించబడతాయి' అందుకే ప్రతీ ఒక్కరూ చెట్లను నాటాలని, పర్యావరణ సంరక్షణ మన అందరి బాధ్యత అని గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి పేర్కొన్నారు. గిద్దలూరు మండలం, కృష్ణంశెట్టి పల్లె లోని జిల్లా పరిషత్ పాఠశాలలో శనివారం నాడు అటవీశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన వన మహోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి పాల్గొని అటవీశాఖ అధికారులు విద్యార్థులతో కలసి పాఠశాల ప్రాంగణంలో మొక్కలు నాటారు ఈ సందర్భంగా మొక్కలు నాటటమే కాదు వాటికి నీటిని పెట్టి సంరక్షించుకుంటాం అని ప్రతిజ్ఞ చేయించారు ఈసందర్భంగా ఎమ్మెల్యే ఆశోక్ రెడ్డి మాట్లాడుతూ మనం మన ప్రకృతి సంపదను అయిన వనాలను సంరక్షించుకోవలసిన భాద్యత మనందరి పై 'విచక్షణా అడవులు విచక్షణా రహితంగా నరికి వేయటం వలన ఎన్నో అనర్థాలకు దారితీస్తున్నాయని 'పచ్చని వనాలు మనకు దేవుడు ఇచ్చిన వరమన్నారు' ప్రకృతిని మనం ధ్వంసం చేస్తే ఆది మనపై వికృత రూపం దాల్చి కష్ట నష్టాల సృష్టించబడతాయన్నారు 'అడవులు వృక్ష సంపదను మనం కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై వుందన్నారు 'చెట్లను నాటడం కాదు వాటికి నీరు ఎరువు అందిచి సంరక్షించుకోవలసిన అవసరం ఉందన్నారు 'చెట్లు నాటి వాటంతటఅవే ఎక్కి వస్తాయని వదిలేయరాదన్నారు వాటిని సురక్షితంగా రక్షించిన నాడే మన తరువాతి తరాలవారికి మేలు చేసిన వారం అవుతామన్నారు గతం లో చెట్లు నాటడం తరువాత వాటిని సంరక్షణ చేయక పోవటంతో అవి అంతరిరించి పోయి కోట్ల రూపాయలు వృధా అయ్యేవని ఆవేదన వ్యక్తం చేశారు. వన మహోత్సవాల పేరిట కోట్ల రూపాయలను ఖర్చు చేసి మొక్కలు నాటుతున్నామని కానీ ఆశించిన మేరకు ఫలితం లభించటం లేదన్నారు ఆనందుకే . ప్రస్తుత ప్రభుత్వం చెట్లను నాటటం, వాటిని సంరక్షించే బాధ్యత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ' ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లు ఆధ్వర్యంలో రాష్ట్రంలో పర్యావరణాన్ని పరిరక్షించాలనే సంకల్పంతో రాష్ట్రంలో మొక్కలు నాటే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని అందులో భాగంగా అటవీశాఖ సహకారంతో గిద్దలూరు నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో చెట్లు నాటే కార్యక్రమం చేపట్టామన్నారు ప్రస్తుతం మనం నాటే పతి మొక్క మానులు కావాలని ఇదే ప్రభుత్వం ఆశించే పలితం అన్నారు నాటిన ప్రతి మొక్కను సంరక్షించుకోవాలన్నారు 'ఏ మొక్క వృధా కారాదన్నారు' ప్రతీ ఒక్కరూ చెట్లు నాటటటంతో పాటు వాటిని పరిరక్షించే బాధ్యత తీసుకోవాలని, గ్రామాలతో పాటు గిద్దలూరు పట్టణంలో కూడా అధిక సంఖ్యలో చెట్లు నాటే కార్యక్రమానికి శ్రీకారం చుడతామన్నారు. పచ్చని మొక్కలు నాటి వాటిని సంరక్షించి అహల్లధకార వాతావరణం లో జీవనం సాగిద్దామని ఆశోక్ రెడ్డి పిలుపునిచ్చారు. అంతకుముందు వనమహోత్సవ్ కార్యక్రమానికి విచ్చేసిన ఆశోక్ రెడ్డికి అటవీ శాఖ అధికారులు గ్రామస్తులు పూల వర్షం కురిపించి ఘనంగా స్వాగతం పలికారు

ఈ కార్యక్రమంలో గిద్దలూరు జడ్పీటీసీ సభ్యులు బుడతా మధుసూదన్ యాదవ్, మాజీ ఎంపీటీసీ పాలుగుళ్ల ప్రతాప్ రెడ్డి, డి.ఎఫ్.ఓ వై.వి నరసింహారావు సబ్ డి.ఎఫ్.ఓ శ్రీకాంత్ రెడ్డి, స్థానిక సర్పంచ్ ఎలిజబెత్, ఎంఈవోలు జింకా వెంకటేశ్వర్లు, కావడి వెంకటేశ్వర్లు, పాఠశాల హెడమాస్టర్ మంజురేఖ, స్కూల్ కమిటీ చైర్మన్ కమ్మగౌని వెంకట సుబ్బయ్య, మాజీ సర్పంచ్ దప్పిలి విజయ భాస్కర్ రెడ్డి, ప్రకాష్ రెడ్డి, భూపాల్ రెడ్డి, పగడాల శ్రీను, చల్లా ఏడుకొండలు, మండల తెలుగుదేశం నాయకులు, సర్పంచులు, ప్రజాప్రతినిధులు, అటవీశాఖ అధికారులు, పాఠశాల ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేదలైన అభాగ్యులను ఎన్టీఆర్ భరోసా పింఛన్ తో ప్రభుత్వం ఆదుకుంటుందని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి





**పెన్ పవర్ స్టాఫ్ రిపోర్టర్ బాపట్ల ఆగస్టు 31:**

ఎన్టీఆర్ భరోసా పింఛన్ పథకం నగదు పంపిణీ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి శనివారం బాపట్లలో లాంఛనంగా ప్రారంభించారు. ఉదయం 6 గంటలకు భీమావారిపాలానికి చేరుకుని జోరున కురుస్తున్న వర్షంలోనే లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి నగదు అందించారు. నిరుపేదలకు రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంటుందని వారికి భరోసా ఇచ్చారు. మారిశెట్టి శంకరరావుకు వృద్ధాప్య పింఛన్ నగదు అందించారు. జి నాగేశ్వరమ్మకు వృద్ధాప్య పింఛన్ ఇచ్చారు. ఎలాంటి పరిస్థితులు ఎదురైనా మీకు నెల మొదటి రోజే పింఛన్ నగదు ప్రభుత్వం అందిస్తుందని వారికి హామీ ఇచ్చి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. జోరున వర్షం కురిసినప్పటికీ, విపత్తు వచ్చినా లబ్ధిదారులకు సకాలంలో పింఛన్ పంపిణీ చేస్తామని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. ఒకటవ తేదీ ఆదివారం సెలవు దినం రావడంతో సచివాలయం ఉద్యోగులంతా ముందు రోజే నగదు పంపిణీ చేయాలని ప్రభుత్వం ఆదేశించిందన్నారు. భారీ వర్షాలు కురుస్తున్నప్పటికీ జిల్లా వ్యాప్తంగా సచివాలయాల సిబ్బంది పింఛన్ పంపిణీలో నిమగ్నమయ్యారన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు వర్షంలో సైతం పింఛన్ పంపిణీ సమర్థంగా నిర్వహిస్తున్నామని చెప్పారు. లబ్ధిదారుల బ్యాంకు ఖాతాలోకి పింఛన్ నగదు వేస్తే దివ్యాంగులు, వృద్ధులు ఇబ్బందులు పడతారని సీఎం గుర్తించి నేరుగా నగదు అందించాలని ఆదేశించినట్లు చెప్పారు. జోరున కురుస్తున్న వర్షంలో తెల్లవారుజామునే లబ్ధిదారుల ఇంటికి వెళ్లి పింఛన్ నగదు ఇస్తుంటే లబ్ధిదారులు ఎంతో సంతోషిస్తున్నారని తెలిపారు. జిల్లాలో రెండు లక్షల 31 వేల రెండు వందల మంది లబ్ధిదారులకు రూ.96.24 కోట్ల నగదు పంపిణీ చేస్తున్నామని వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఎన్టీఆర్ భరోసా పింఛన్ నగదు పంపిణీ కార్యక్రమం సమర్థంగా కొనసాగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఏ పిడి వై పిచ్చిరెడ్డి, బాపట్ల మున్సిపల్ కమిషనర్ నిర్మల్ కుమార్, బాపట్ల మున్సిపల్ మాజీ చైర్మన్ జిట్టా ప్రమీలారాణి, జనసేన నాయకులు కారుమూరి ఆంజినేష్, బిజెపి నాయకులు మామిడి రమేష్, టిడిపి నాయకులు శీలం శ్రీనివాస రావు, స్థానిక కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో విద్యుత్ ప్రమాదానికి గురికాకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి - ఏ ఈ దీపక్ రెడ్డి

**పెన్ పవర్, ఆగస్టు 31, అద్దంకి**

వర్షాకాలంలో విద్యుత్ ప్రమాదానికి గురికాకుండా జాగ్రత్తలు తీసుకోవలని సంతమాగులూరు మండల విద్యుత్ శాఖ అధికారి దీపక్ రెడ్డి తెలిపారు. తడిసిన కరెంట్ స్థంబాలను ముట్టుకోరాదన్నారు. తడిసిన చేతులతో స్టార్టర్లు కానీ మోటార్లు కానీ ముట్టుకోరాదని, విద్యుత్ లైన్ కు తగులుచున్న చెట్లను ముట్టుకోరాదని తెలిపారు. అంతేకాకుండా విద్యుత్ లైన్‌కు చెట్టు కొమ్మలు తగిలితే సంబంధిత అధికారికి తెలియపరచలన్నారు. పార్కులలో గాని స్టేడియంలో గాని విద్యుత్ స్తంభాలు ముట్టుకోరాదన్నారు. ఇంట్లో ఉన్న స్విచ్ బోర్డు లను తడి చేతులతో ముట్టుకోవద్దని తెలిపారు. బయట పెట్టిన లైట్లు నీటితో తడవకుండా చూసుకోవాలని సూచించారు. అలాగే కరెంటు కు సంబంధించిన వస్తువులు తడి చేతులతో ముట్టుకోరాదన్నారు. చిన్న పిల్లలను కరెంటు వస్తువుల వద్దకు రాకుండా పలు జాగ్రత్తలు తీసుకోవా లన్నారు. ఉతికిన బట్టలు ఇంటిపైన ఉన్న ఇనుప తీగలపై వేయకూడదని తెలిపారు. గాలి,దుమారం,వర్షం వలన తెగిన విద్యుత్ వైర్లను ముట్టుకోరాదని, ఇంట్లో ఉన్న వాటర్ హీటర్ యొక్క స్విచ్ ఆఫ్ చేసి ప్లగ్ తీసిన తర్వాతనే నీళ్లు పెట్టిన వస్తువును తీసుకోవాలన్నారు. ఉరుములు మెరుపులతో వర్షం పడేటప్పుడు డిష్ కనెక్షన్ తీసివేయాలని, వర్షం పడుచున్నప్పుడు టీవీ,ఫ్రిడ్జ్ మరియు కంప్యూటర్ ల యొక్క స్విచ్ లను కూడ ఆపి వేయాలని,లేనిచో వైర్లు షార్ట్ సర్క్యూట్ అయ్యే అవకాశం ఉంటుందని అయన తెలిపారు. అంతేకాకుండా కరెంటు లైన్ క్రింద సెల్ ఫోన్ మాట్లాడకూడదన్నారు. ఇంట్లోకి వచ్చే సర్వీస్ వైర్ ఏమైన డ్యామేజ్ అయినచో సంబంధించిన విద్యుత్ అధికారి కానీ సిబ్బంది కానీ తెలియపరచి తగిన మరమ్మతులను వెంటనే చేయించుకోవాలని ఏఈ పలు సూచనలు తెలిపారు.

## పొదిలిలో టీ సెంటర్ ను ప్రారంభించిన కందుల విగ్నేష్ రెడ్డి



**పొదిలి, పెన్ పవర్ ఆగస్టు 31**

పొదిలిలో శనివారం నాడు నూతనంగా ఏర్పాటు చేసిన మిస్టర్ టి సెంటర్‌ను మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి తనయుడు, తెలుగుదేశం యువ నేత కందుల విగ్నేష్ రెడ్డి ప్రారంభించారు పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయం ఎదురుగా ఏర్పాటుచేసిన టీ సెంటర్ ను విగ్నేష్ రెడ్డి లాంఛనంగా ప్రారంభించారు అలాగే టీ సెంటర్ నూతన యాజమాన్యాన్ని విగ్నేష్ రెడ్డి అభినందించారు ఈ కార్యక్రమంలో పాస్టర్ జి సురేష్ కుమార్, గుడ్ల గట్టు సర్పంచ్ పి సుఖదేవ్, రాష్ట్ర టీఎన్ఎస్ఎఫ్ కార్యదర్శి వరికుంట్ల అనిల్, తదితరులు పాల్గొన్నారు.

## 5 మంది పేకాట రాయుళ్లు అరెస్టు

**కొనకనమిట్ల పెన్ పవర్ ఆగస్టు 31**

మండలంలోని పెద్దారికట్ల గ్రామంలో పేకాట ఆడుతున్న 5 మందిని అదుపులోకి తీసుకుని అరెస్టు చేసినట్లు ఎస్.ఐ మాధవరావు తెలియచేశారు.అందిన సమాచారం మేరకు శనివారం గ్రామంలో అకస్మిక తనిఖీ నిర్వహించగా రహస్యంగా పేకాట ఆడుతున్న ఐదుగురిని పట్టుకొని వారి దగ్గర నుంచి రూ.12100 స్వాధీనం చేసుకొని నిందితులపై కేసు నమోదు చేసినట్లు ఎస్.ఐ తెలియచేశారు.అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్.ఐ మాధవరావు హెచ్చరించారు.




## భారీ వర్షంలో కూడా కొనసాగుతున్న ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు




**పెన్ పవర్ స్టాఫ్ రిపోర్టర్ బాపట్ల ఆగస్టు 31**



బాపట్ల పట్టణంలోని రెండవ వార్డు లో, బాపట్ల మండలం ఈతేరు గ్రామం లో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ చేసిన బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు , ఎంపీ తెన్నేటి కృష్ణ ప్రసాద్ అర్హులైన ప్రతి ఒక్కరికి పెన్షన్ అందించడం సంతోషదాయకమని ఎమ్మెల్యే నరేంద్ర వర్మ అన్నారు. జోరు వర్షంలో కూడా 31 వ తారీకు ని పెన్షన్ ఇచ్చే ఆలోచన ఎంతో గర్వంగా చెప్పుకునే విషయమని నరేంద్ర వర్మ అన్నారు. 31వ తేదీని పెన్షన్ తీసుకుం టున్న అర్హులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బాపట్ల మున్సిపల్ కమిషనర్ నిర్మల్ కుమార్ ,ఆర్ డి ఓ రవీంద్ర, మాజీ ఎమ్మెల్యే చీరాల గోవర్ధన్ రెడ్డి, బాపట్ల పార్లమెంట్ అధ్యక్షులు సలగల రాజశేఖర్ బాబు, ఇన్ ఛార్జ్ తాశీల్దార్ శ్రీదేవి, అధికారులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కొమరోలు తాసిల్దార్ కార్యాలయంలో

# కంట్రోల్ రూమ్ ఏర్పాటు

**తుఫాను ప్రభావంతో కురుస్తున్న వర్షాలు పెనుగాలులకు అప్రమత్తంగా ఉండాలని విజ్ఞప్తి.**

**పురాతన మిద్దెలు, పాడుబడిన కట్టడాలు తదితర వాటి కింద నివసించేవారు జాగ్రత్తలు తీసుకోవాలి.**

**వాగులు, వంకలు పొంగి ప్రవహించే ప్రమాదం ఉన్నందువల్ల వాటిని దాటేందుకు సాహసం చేయవద్దు.**

**వీఆర్వోలు వీఆర్ఏలు 24 గంటల పాటు ప్రజలకు అందుబాటులో ఉంటారు**

**తుఫాను ప్రభావంతో ఎలాంటి సమస్య ఉత్పన్నమైన వెంటనే కంట్రోల్ రూమ్ కు తెలియజేయాలి.**

**కొమరోలు తాసిల్దార్ దేవరశెట్టి భాగ్యలక్ష్మి.**



**కొమరోలు పెన్ పవర్ ఆగస్టు 31**

బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ప్రభావంతో రాష్ట్రవ్యాప్తంగా పెనుగాలులతో కూడిన భారీ వర్షాలు కురుస్తున్నాయని, కొమరోలు మండలంలో కూడా తుఫాను ప్రభావం ఉన్నదని ,అందువల్ల కొమరోలు మండల ప్రజలు కూడా అప్రమత్తంగా ఉండాలని కొమరోలు తాసిల్దార్ దేవరశెట్టి భాగ్యలక్ష్మి ఒక ప్రకటనలో తెలిపారు. తుఫాను ప్రభావంతో కొమరోలు మండలంలో గత రెండు రోజులుగా ఒక మోస్తరు వర్షాలు కురుస్తున్నాయని, పెనుగాలులు కూడా వీస్తున్నాయని ఆమె చెప్పారు. దీనితో వాగులు వంకలు ప్రవహించే అవకాశాలు ఉన్నందువల్ల ప్రజలు తొందరపాటు చర్యలతో వాగులను దాటేందుకు ప్రయత్నించవద్దని విజ్ఞప్తి చేశారు . తుఫాను ప్రభావంతో మరో రెండు మూడు రోజులు వర్షాలు కురిసే అవకాశం ఉన్నదని ఆమె చెప్పారు. పెనుగాలులకు విద్యుత్తు తీగలు తెగిపడే ప్రమాదం ఉండదని నేలతడిగా ఉన్నందువల్ల విద్యుత్ స్తంభాలను తాకవద్దని విద్యుత్ శాఖ పరంగా తల ఎత్తే సమస్యలను వెంటనే విద్యుత్ శాఖ అధికారులకు లేదా తుఫాను కంట్రోల్ రూమ్ కు తెలియజేయాలన్నారు. బంగాళాఖాతంలో ఏర్పడిన తుఫాను కారణంగా ప్రజలు అత్యవసర సహాయం పొందేందుకు, తుఫాను ప్రభావ సమాచారం తెలుసుకునేందుకు కొమరోలు లోని తమ కార్యాలయంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశామన్నారు. అంతేకాక అన్ని రెవెన్యూ గ్రామాలలో వీఆర్వోలు, వీఆర్ఏలు ప్రజలకు అందుబాటులో ఉంటారని వారి సేవలను కూడా పొందాలని ఆమె కోరారు .తుఫాన్ వల్ల ఎలాంటి ఇబ్బందులు కలిగిన వెంటనే 8919 604118 నెంబర్ గల తమ కార్యాలయంలో గల కంట్రోల్ రూమ్ కు తెలియజేసి తగు సహాయం పొందాలని ఆమె మండల ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## సీఐ భీమా నాయకులు మర్యాదపూర్వకంగా కలిసిన గుంటగాని , దళిత నాయకులు

**పెన్ పవర్ పామూరు ఆగస్టు 31**

పట్టణంలోని పోలీస్ స్టేషన్ ఆవరణలో సీఐ కార్యాలయం వద్ద సీఐ భీమా నాయక్ ను మర్యాదపూర్వకంగా కలిసినా ఆంధ్రప్రదేశ్ ఎస్సీ ఎస్టీ బిసి మైనార్టీ సంక్షేమ సంఘం వ్యవస్థాపకుడు గుంటగాని పేతురు. ఈ సందర్భంగా గుంట గాని పేతురు సీఐ భీమా నాయక్ ను మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి పూలమాలవేసి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మైనార్టీ సంఘ నాయకులు కోడిగుంపల నాయిబ్ రసూల్, బద్దిపూడి మార్క్, గుంట గాని బాబు, జక్కుల లక్కీ, ఇస్రాయిల్, లోకసాని రవి, శేషం పురుషోత్తం,సంఘ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.




## జోరు వానలో పెన్షన్ల పంపిణీ దేశం నాయకులు, సిబ్బంది ని మెచ్చుకుంటున్న ప్రజలు




**పొదిలి, పెన్ పవర్ ఆగస్టు 31**



ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పథకం ద్వారా పెన్షన్ పంపిణీ కార్యక్రమం పొదిలిలో శనివారం నాడు ప్రారంభమైంది ఒకవైపు జోరుగా వాన కురుస్తున్నప్పటికీ, ప్రభుత్వ సిబ్బంది లెక్కచేయకుండా గొడుగులు పట్టుకొని పెన్షన్ దారుల ఇండ్ల వద్దకు వెళ్లి పెన్షన్ సొమ్మును అందజేశారు అలాగే పెన్షన్లు పంపిణీ చేస్తున్న సిబ్బందికి మండల తెలుగుదేశం నాయకులు తమ సహాయ సహకారాలు అందించారు ప్రభుత్వ సిబ్బంది వెంట దేశం నాయకులు తిరిగి పెన్షన్ల పంపిణీ కార్యక్రమం సజావుగా సాగేలా కృషి చేశారు పట్టణంలో రెండు రోజుల నుండి ఎడతెరిపి లేకుండా వర్షం కురుస్తున్నప్పటికీ, తమ ఇండ్ల వద్దకు వచ్చి పెన్షన్ల సొమ్ము అందజేసినందుకు ప్రభుత్వ సిబ్బందిని, అలాగే సిబ్బంది తో వచ్చి తమకు పెన్షన్ సొమ్ము అందేందుకు తోడ్పాటు అందించిన స్థానిక తెలుగుదేశం నాయకులకు పెన్షన్ దారులు తమ కృతజ్ఞతలు తెలియజేశారు.

## దాతృత్వం చాటుకుని.... పునరావాసం కల్పించి

**నిరాశ్రయులకు ఆశ్రయం కల్పించిన బెల్లంకొండ తెదేపా నాయకులు**

**మేము సైతం అని కదిలిన తెలుగు తమ్ముళ్లు**




**బెల్లంకొండ ఆగస్టు 31 పెన్ పవర్**



అధిక వర్షాలతో నిలువ నీడ లేక ఇబ్బందులు పడుతున్న నిరాశ్రయులైన బేడ బుడగ జంగాలకు పునరావాసం కల్పించి తెదేపా నాయకులు దాతృత్వం చాటుకున్నారు. బెల్లంకొండ మండల కేంద్రంలోని లోతట్టు ప్రాంతాల్లో గుడారలు వేసుకుని నివాసం ఉంటున్న బేడ బుడగజంగాలు అధిక వర్షాలతో వేసుకున్న గుడారలు ఈదురు గాలులకు కొట్టుకు పోయి నిరాశ్యులయ్యారు. దీనితో దిక్కు దిక్కు తోచని స్థితిలో బిక్కు బిక్కుమంటూ ఉన్న వారికి పెదకూరపాడు శాసనసభ్యులు భాష్యం ప్రవీణ్ ఆదేశాల మేరకు బెల్లంకొండ లో రాష్ట్ర మైనారిటీ సెల్ ప్రధాన కార్యదర్శి, తెదేపా సీనియర్ నాయకులు పీఎస్కే మస్తాన్ షరీఫ్. బెల్లంకొండ సర్పంచ్ గడ్డిపర్తి జ్యోతి సముద్రం వారి వద్దకు వెళ్లి ఎడతెరిపి లేని వర్షం లో దిక్కుతో చని స్థితిలో ఉన్న వారికి భరోసాగా బెల్లంకొండ లో ఇటీవల హిందూ సంఘాలు ఆధ్వర్యంలో నిర్మించిన షెడ్లలోకి నిరాశ్రయులను తరలించి వారికి ఆశ్రయ భరోసా కల్పించారు. నిరాశ్రయ స్థితిలో ఉన్న బాలింతలు, చిన్నారులు,వృద్ధులు తల దాచుకునేందుకు ఒక ఆశ్రయం కలించిన నాయకులను ప్రజలు మనస్ఫూర్తిగా అభినందనలు వర్షం కురిపించారు.

## జోరు వర్షంలోనూ 94 శాతం పెన్షన్ల పంపిణీ

### బేస్తవారిపేట ఎంపీడీవో పార్వతి

**బేస్తవారిపేట, పెన్ పవర్ ఆగస్టు 31**

బెస్తవారిపేట మండలంలో సెప్టెంబర్ నెలకి సంబంధించిన పింఛన్ల పంపిణీ కార్యక్రమం బేస్తవారిపేట మండలంలోని అన్ని సచివాలయాల పరిధిలో 94శాతము పెన్షన్లు పంపిణీ చేసినట్లు ఎంపీడీవో పార్వతి తెలిపారు.శనివారం ఉదయం నుండి ప్రారంభమైన పెన్షన్ల కార్యక్రమం జోరు వర్షంలోనూ గ్రామ సచివాలయాల సిబ్బంది మరియు సెక్రటరీల ద్వారా పంపిణీ చేయించామని తెలిపారు. బేస్తవారిపేట మండలంలోని అన్ని సచివాలయాల పరిధిలో చేనేత, వృద్ధాప్య, వితంతు, వికలాంగుల పెన్షన్లు మొత్తం 7176 పెన్షన్లు ఉండగా అందులో 94 % శాతం పెన్షన్లు పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. వివిధ కారణాలతో అందుబాటులో లేని వారికి సెప్టెంబర్ రెండవ తేదీ సోమవారం పెన్షన్లు అందజేయలేదన్నారు. మండలంలో 94 శాతం పెన్షన్లు అందజేయడం జరిగిందని ఎంపీడీవో టీ పార్వతి తెలిపారు.

## జోరు వర్షంలో కూడా 12వ వార్డులో పెన్షన్లు పంపిణీ చేసిన శాసనసభ్యులు కావ్య

### సిబ్బందిని అభినందించారు





**కావలి పెన్ పవర్ ఆగస్టు 31**

రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన అవ్వ, తాతలకు, వితంతువులకు ప్రభుత్వం అందిస్తున్న పెన్షన్ను సెప్టెంబర్ 1వ తేదీన ఆదివారం కావడంతో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఒకరోజు ముందుగా అంటే ఆగస్టు 31 న పెన్షన్ ప్రజలకు అందించాల ఆలోచనతో ఈ కార్యక్రమాన్ని ముందుగా నిర్వహిస్తున్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాల ప్రకారం కావలి నియోజకవర్గం లో కావలి మున్సిపాలిటీ 12వ వార్డు అరుంధతి వాడలో జోరు వర్షం కురుస్తున్నప్పటికీ కావలి శాసనసభ్యులు కావ్య కృష్ణారెడ్డి అధికారులతో కలిసి పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. అధికారులు, సిబ్బంది అర్హులైన ప్రతి ఒక్కరికి పెన్షన్ పంపిణీ చేయడం జరిగింది. అధికారులను సిబ్బందిని ఎమ్మెల్యే అభినందించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మూడోసారి ఈ పెన్షన్ పంపిణీ కార్యక్రమం జరుగుతుందని తెలిపారు. రాజు మంచివాడైతే రాష్ట్రం దేశం బాగుంటుందని తెలిపారు. రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడపాలన్న తపన ఆ ఉత్సాహం ఉన్న వ్యక్తి చంద్రబాబు నాయుడు అని అందుకే ప్రకృతి కూడా పులకిస్తూ సహకరిస్తుందని తెలిపారు. రామరాజ్యంగా చంద్రబాబు పరిపాలన ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కావలి మున్సిపల్ డి.ఈ. సాయిరాం టిడిపి పట్టణ అధ్యక్షులు గుత్తికొండ కిషోర్ బాబు ప్రధాన కార్యదర్శి జ్యోతి బాబురావు టిడిపి నియోజకవర్గ నాయకులు రాజ్ కుమార్ చౌదరి వార్డు నాయకులు దేవకుమార్, సూరిప్రకాష్ హరినారపురెడ్డి, పొట్లూరు శ్రీనివాసులు, మందారమేష్, బొమ్మ రమణయ్య సింగయ్య జలదంకి శ్రీను, టిడిపి, బిజెపి, జనసేన నాయకులు కార్యకర్తలు, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## అర్ధవీడు మండలంలో పొంగి పొర్లుతున్న జంపలేరువాగు..!





**బెస్తవారిపేట(అర్ధవీడు) పెన్ పవర్ ఆగస్టు 31**

శుక్రవారం రాత్రి నుండి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు నల్లమల్ల అభయారణ్యం నుండి దిగువకు ప్రవహించే జంపలేరు ఉదృతంగా ప్రవహిస్తుంది. గత రెండు సంవత్సరాలు నుండి జంపలేరు వాగు స్వల్పకాలిక నీటితో ప్రవహిస్తూ ఉండడంతో ఈ ప్రాంతంలోని చెరువులకు అరకురా నీళ్లు జంపలేరు శనివారం ఉదృతంగా ప్రవహిస్తూ ఉండడంతో అర్ధవీడు మండలంలోని బొల్లుపల్లి చెరువు, మరికొన్ని చెరువులకు పూర్తిస్థాయిలో నీరు చేరే అవకాశం ఉందని రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల ఎండ తెరిపి లేకుండా కురుస్తున్న వర్షానికి వాగులు వంకలు పొంగిపొర్లుతున్నాయి. జంపలేరు వాగు ప్రవాహము కంభం చెరువు కు చేరుతునడంతో కంభం చెరువు ఆయకట్టు రైతులు ఆనంద వ్యక్తం చేస్తున్నారు.

## దర్శి పట్టణం, శివరాజ్ నగర్ లో పింఛన్ల పంపిణీ చేసిన దర్శి నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ





**దర్శి, పెన్ పవర్ ఆగస్టు 31:**

అవ్వాతాతల కళ్ళల్లో ఆనందమే కూటమిప్రభుత్వ లక్ష్యం. ఒకరోజు ముందుగానే పింఛన్ల పంపిణీ చరిత్రలో ఫస్ట్ కుంభవృష్టి వర్షాన్ని సైతం లెక్కచేయక కొనసాగిన పింఛన్ల పంపిణీ. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ చొరవపై సర్వత్రా హర్షం ధన్యవాదాలు తెలిపిన దర్శి టీడీపీ ఇంఛార్జి డాక్టర్ గొట్టిపాటి. దర్శి పట్టణం, శివరాజ్ నగర్ లో పింఛన్ల పంపిణీ చేసిన దర్శి నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ. మాజీ శాసనసభ్యులు నారపుశెట్టి పాపారావు ఉన్నారు. నెలలో ఒకటో తారీఖు ముందే ఇంటింటికి వెళ్లి పింఛన్ పంపిణీ చేయడమనేది దేశ చరిత్రలో ప్రథమం అని దర్శి టీడీపీ ఇంఛార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి అన్నారు. పింఛన్ల పంపిణీ చేసే సమయంలో లబ్ధిదారుల కళ్ళల్లో ఆనందాన్ని చూస్తుంటే.. చాలా సంతోషంగా ఉందని ఆమె శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కుంభవృష్టిగా కురుస్తున్న భారీ వర్షాన్ని సైతం లెక్కచేయక వృద్ధులకు, ఒంటరి మహిళలకు, వికలాంగులకు అండగా నిలిచిన కూటమి ప్రభుత్వానికి, సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కు మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలుపుతున్నట్లు ఆమె వెల్లడించారు. వర్షంలోనూ ప్రభుత్వ అధికార యంత్రాంగం పింఛన్లు పంపిణీ చేయడం, లబ్ధిదారులతో మాట్లాడడం అందరినీ ఆకర్షించిందన్నారు.. ఈ సందర్భంగా గొట్టిపాటి లక్ష్మి మీడియాతో మాట్లాడారు.. సెప్టెంబర్ 1న సెలవు కావడంతో.. ముందు రోజే పెన్షన్ల పంపిణీకి ఏపీ ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని.. లబ్ధిదారుల సంక్షేమం కోసం ఆలోచించే కూటమి ప్రభుత్వం చరిత్రలో నిలిచిపోతుందని ఆమె అన్నారు. ఈ కార్యక్రమం లో దర్శి లోని వివిద హోదాల్లో ఉన్న టిడిపి, జనసేన, బిజెపి నాయకులు, మహిళలు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు. వలస కూలీలకు ఉచిత భోజన సదుపాయం కల్పించిన దర్శి నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ డా,గొట్టిపాటి లక్ష్మి దర్శి నగర పంచాయతీలోని శివరాజ్ నగర్ లో బ్రతుకుతెరువు కోసం వలసలు వచ్చి, ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో వంట కూడా చేసుకోలేని పరిస్థితిలో ఉన్న వలస కూలీల విషయం తెలుసుకున్న దర్శి నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ డాబబ గొట్టిపాటి లక్ష్మీ వారికి భోజన సదుపాయం కల్పించారు. పెన్షన్ ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని అనంతరం శివరాజ్ నగర్ వెళ్లి వలస కూలీల వద్దకు వెళ్లి డాబబ లక్ష్మి వారికి భోజనం ప్యాకెట్లను అందించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే పాపారావు దర్శి లోని వివిద హోదాల్లో ఉన్న టిడిపి, జనసేన, బిజెపి నాయకులు, మహిళలు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

# వృక్షో రక్షతి రక్షితః

### వి.సి.ప్రొఫెసర్ మూర్తి

### వనం,మనం కార్యక్రమంలో పాల్గొన్న రిజిస్ట్రార్ హరిబాబు



**బ్యూరో పెన్ పవర్, ప్రకాశం ఆగస్టు 31:**

చెట్లను పెంచడం ద్వారా ప్రజలకు ఎంతగానో మేలు జరుగుతుందని, ఇందుకోసం ప్రతి ఒక్కరూ తప్పకుండా కనీసం ఒక్క మొక్క అయినా నాటవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉందని ఆంధ్ర కేసరి యూనివర్శిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ డి.వి.ఆర్.మూర్తి అన్నారు. శనివారం ఉదయం ఆంధ్ర కేసరి యూనివర్శిటీ పరిపాలనా భవనం వద్ద ఏ.కే.యూ. ఎన్.ఎస్.ఎస్.కో ఆర్డినేటర్ డాక్టర్ మండే.హర్ష ప్రీతం దేవ్ కుమార్ ఆద్వర్యంలో జరిగిన మొక్కలు నాటే కార్యక్రమానికి ఉప కులపతి ప్రొఫెసర్ మూర్తి, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ బి హరిబాబు, ఏ.కే.యూ. ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జి రాజ మోహన్ తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వి.సి.ప్రొఫెసర్ మూర్తి మాట్లాడుతూ మొక్కలు మానవాళికి ఎన్నో ప్రయోజనాలను అందిస్తాయని, అనారోగ్య సమస్యలు తలెత్తకుండా ఎంతగానో కాపాడుతాయని, మేఘాలను ఆకర్షించడం ద్వారా వర్షాలను సైతం కురిపిస్తాయని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సైతం మొక్కలు పెంపకం కార్యక్రమం ద్వారా పర్యావరణ పరిరక్షణ కోసం ఎంతగానో కృషి చేయడం జరుగుతుందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన వనం - మనం కార్యక్రమంలో భాగంగా ఆంధ్ర కేసరి యూనివర్శిటీలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం హర్షించదగ్గ విషయమని రిజిస్ట్రార్ ప్రొఫెసర్ హరిబాబు అన్నారు. పర్యావరణ సమతుల్యత, కాలుష్య నివారణ, ప్రాణ వాయువును అందించడం, సకాలంలో వర్షాలు కురిపించడం వంటి విషయాల్లో చెట్లు ప్రస్తుత కాలానికే కాకుండా, భావి తరాలకు కూడా ఎంతగానో ఉపయోగ పడతాయని పేర్కొన్నారు. యూనివర్శిటీ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ రాజ మోహన్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణలో భాగంగా మానవాళికి ఎన్నో ప్రయోజనాలను అందిస్తున్న మొక్కలను గ్రామాలు, పట్టణాలు,నగరాలు అనే తారతమ్యం లేకుండా అన్ని ప్రాంతాల్లో నాటడం తోబాటు వాటిని బ్రతికించుకొని భవిష్యత్ తరాలలో జీవనోపాదులకు ఉపయోగ పడే విధంగా ప్రతి ఒక్కరూ తప్పకుండా కృషి చేయాలని కోరారు. ఎన్.ఎస్.ఎస్.కో ఆర్డినేటర్ డాక్టర్ మండే.హర్ష ప్రీతం దేవ్ కుమార్ మాట్లాడుతూ అమెజాన్ ప్రాంతంలో సంవృద్ధిగా వర్షాలు కురవడం తోబాటు,అక్కడి ప్రజలు ఆరోగ్యంగా జీవిస్తున్నారంటే అందుకు గల ప్రధాన కారణం చెట్ల పెంపకం వల్లే సాధ్యపడిందని అన్నారు. పర్యావరణ శాస్త్ర వేత్తలు సూచించిన ప్రకారం నేటి ఆధునిక కాలంలో సమాజాన్ని కాలుష్య కోరల నుంచి కాపాడేందుకోసం ప్రభుత్వం ప్రవేశ పెట్టిన " ఈచ్ వన్ ప్లాంట్ వన్" కార్యక్రమంలో తప్పకుండా భాగస్వాములు కావాల్సిన అవసరం ఉందని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సి.డి.సి. డీన్ డాక్టర్ జి.సోమశేఖర,వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ నిర్మలా మణితో బాటు కాంట్రాక్టు అధ్యాపకులు, అతిథి అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఇంటింటికి వెళ్లి పింఛన్ పంపిణీ చేసే సమయంలో లబ్ధిదారుల కళ్ళల్లో ఆనందాన్ని చూస్తుంటే.. చాలా సంతోషంగా ఉందని ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్దన్ తెలిపారు.





**ఒంగోలు, పెన్ పవర్ ఆగస్టు 31**

వృద్ధులకు, ఒంటరి మహిళలకు, వికలాంగులకు అండగా నిలిచిన ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు కి మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలుపుతున్నట్లు జనార్దన్ తెలియజేసారు. పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో భాగంగా ఒంగోలు నగరంలోని 21వ డివిజన్ నందు పర్యటించిన జనార్దన్ స్థానిక నేతలతో కలిసి ఇంటింటికి వెళ్లి వృద్ధులకు వితంతువులకు పింఛన్లు పంపిణీ చేశారు.వర్షంలో కూడా పింఛన్లు పంపిణీ చేయడం, లబ్ధిదారులతో మాట్లాడడం అందరినీ ఆకర్షించింది.. ఈ సందర్భంగా జనార్దన్ గారు మీడియాతో మాట్లాడుతూ సెప్టెంబర్ 1న సెలవు కావడంతో ముందు రోజే పెన్షన్ల పంపిణీకి ఏపీ ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని, లబ్ధిదారుల సంక్షేమం కోసం ఆలోచించే కూటమి ప్రభుత్వం చరిత్రలో నిలిచిపోతుందని తెలియజేసారు.ఈ కార్యక్రమం లో టీడీపీ జిల్లా అధ్యక్షులు నూకసాని బాలాజీ , జనసేన జిల్లా అధ్యక్షులు షేక్ రియాజ్ ,ఒంగోలు మేయర్ సుజాత , కమీషనర్ వెంకటేశ్వరావు, ఒంగోలు నగర టీడీపీ నాయకులు, డివిజన్ నాయకులు, కార్యకర్తలు మరియు లబ్ధిదారులు పాల్గొనడం జరిగినది....

## జోరు వానలో పెన్షన్ పంపిణీ



**పీసీపల్లి పెన్ పవర్ ఆగస్టు 31**

రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు అవ్వా ,తాతలకు, వితంతువులకు ప్రభుత్వం ప్రతి నెలా అందిస్తున్న పెన్షన్ ఒకరోజు ముందుగానే పంపిణీ చేశారు. అయితే శనివారం జోరు వానలో కూడా పెన్షన్ ఆగకుండా పెన్షన్ అందజేసి వారి కళ్ళల్లో అధికారులు ఆనందాన్ని నింపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు మండలంలోని అన్ని గ్రామాలలో జోరు వర్షం కురుస్తున్నప్పటికీ ఉదయం 6 గంటల నుంచి అధికారులు ఆయా గ్రామాల పార్టీ నాయకులు నాయకులతో కలిసి ఉమ్మరంగా పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## వాడవాడలా వైయస్సార్ 15వ వర్ధంతిని నిర్వహించాలి

### బుర్రా మధుసూదన్ యాదవ్ పిలుపు



**కందుకూరు పెన్ పవర్ ఆగస్టు 31**

దివంగత మహానేత, ఆరోగ్యశ్రీ ప్రధాత, ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి మరణించి 15 సంవత్సరాలు పూర్తి అవుతున్న సందర్భంగా ఘనంగా ఆ మహానేతకు వర్ధంతి నివాళులు అర్పించాలని కందుకూరు నియోజకవర్గం వైఎస్ఆర్సిపి ఇన్చార్జి, మాజీ శాసనసభ్యులు బుర్రా మధుసూదన్ యాదవ్ పత్రికా ప్రకటనలో తెలియజేశారు. ఈ సందర్భంగా మధుసూదన్ యాదవ్ మాట్లాడుతూ వైయస్ రాజశేఖర్ రెడ్డి రాజకీయ జీవితంలో ఎన్నడూ ఓటమి ఎరగక ఆరుసార్లు పులివెందుల నుంచి శాసనసభకు ఎన్నికయ్యారు అని అన్నారు. కడప లోకసభకు మూడుసార్లు ఎంపీగా ఎన్నికయ్యారు. 2003లో మండు వేసవిలో 1460 కిలోమీటర్లు పాదయాత్ర సాగించి 2004లో ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించారు అని అన్నారు. 2009 వరకు ముఖ్యమంత్రిగా కొనసాగుతూ రచ్చబండ కార్యక్రమానికి వెళుతూ దురదృష్టవశాత్తు నల్లమల అడవుల్లో హెలికాప్టర్ ప్రమాదానికి గురై మరణించారు అని అన్నారు. ఆయన మరణానంతరం మహానేత కుమారుడు జననేత వైయస్ జగన్ స్థాపించిన వైఎస్ఆర్సిపి పార్టీ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చి వైయస్సార్ మొదలు పెట్టిన సంక్షేమ రాజ్యాన్ని సమర్థవంతంగా అమలు చేశారు. సెప్టెంబర్ 2న జరిగే 15వ వర్ధంతి సందర్భంగా ఆ మహానేత సేవలను గుర్తు చేసుకుంటూ పలు సేవా సామాజిక కార్యక్రమాలను నిర్వహించాలని, మండల కేంద్రాలలో వైయస్సార్ విగ్రహాలకు ఘనంగా పూలమాలలేసి నివాళులర్పించాలని ఈ ప్రకటనలో కోరారు. పార్టీ ప్రజా ప్రతినిధులు, అభిమానులు కార్యకర్తలు,నాయకులు అందరూ తప్పక పాల్గొని కార్యక్రమాలను నిర్వహించాలని కోరారు. విగ్రహాలు లేని చోట వైఎస్ఆర్ చిత్రపటాలను ఏర్పాటు చేసుకొని పార్టీ కార్యాలయాల్లో కార్యక్రమాల్ని ప్రతి గ్రామములో నిర్వహించాలని విజ్ఞప్తి చేశారు.

## జిల్లాలో విస్తారంగా కురుస్తున్న వర్షాలతో అప్రమత్తంగా ఉండాలనీ సిబ్బందికి ఆదేశించిన : ఎస్పీ శ్రీనివాసరావు



**పెన్ పవర్ ప్రతినిధి ఆగస్టు 31**

బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం కారణంగా జిల్లాలో కురుస్తున్న వర్షాలను దృష్టిలో పెట్టుకుని పల్నాడు జిల్లా ఎస్పీ కంచి శ్రీనివాస రావు , జిల్లాలో పని చేస్తున్న పోలీసు అధికారులను సిబ్బందిని అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. జిల్లాలో భారీ వర్షాల నేపథ్యంలో జిల్లా వ్యాప్తంగా ప్రతి పోలీస్ అధికారులు మరియు సిబ్బంది అప్రమత్తంగా వుండి రెస్క్యూ కొరకు కావలసిన అన్ని పరికరాలు దగ్గర పెట్టుకోవాలని ఆదేశించారు.ఎస్పీ ఆఫీసులో ప్రత్యేకంగా కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరిగిందని ఫోన్ నెంబర్ 9440796184, 9154880760,9154880761,9490619394. ల్యాండ్ లైన్ నెంబర్ , 08647-229999 పై నెంబర్లకు ఫోన్ చేసి సమస్యను తెలియజేసి తక్షణ సహాయం పొందవచ్చును కంట్రోల్ రూమ్ 24 గంటలు పనిచేస్తుంది. జిల్లా ఎస్పీ కంచి శ్రీనివాస రావు తెలిపారు.

# జోరు వానలో గడువు కంటే పింఛన్లు పంపిణీ చారిత్రాత్మకం

## యర్రగొండపాలెం తెలుగుదేశం పార్టీ ఇంచార్జి గూడూరు ఎరిక్షన్ బాబు





**పెద్ద దోర్నాల పెన్ పవర్ ఆగష్ట 31**

మండలంలోని రామచంద్ర కోట పంచాయతీలో సచివాలయం సిబ్బందితో కలిసి యర్రగొండపాలెం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ గూడూరు ఎరిక్షన్ బాబు పింఛన్ల శనివారం పంపిణీ ప్రారంభించారు. ఈ సందర్భంగా యర్రగొండపాలెం తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి గూడూరు ఎరిక్షన్ బాబు ఆయన మాట్లాడుతూ సెప్టెంబర్ ఒకటవ తేదీన ఆదివారం అయినందున ముందు రోజే సచివాలయం సిబ్బందితో కలిసి తెలుగుదేశం పార్టీ నాయకులందరూ పింఛన్లు పంపిణీలో పాల్గొనాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నిర్ణయించడం హర్షణీయమని చెప్పారు. రాష్ట్ర చరిత్రలో ఎన్నడూ జరగని విధంగా గడువు కంటే ముందుగా సామాజిక పింఛన్ల పంపిణీ చారిత్రాత్మకమని అభిప్రాయపడ్డారు, గతంలో జగన్ రెడ్డి ప్రభుత్వంలో పింఛన్లను పంపిణీ చేయాల్సిన ఒకటవ తేదీ ఆదివారం వస్తే పింఛన్లను ప్రక్క రోజు గాని 3 వ తేదీ గానీ పంపిణీ చేశావారని అలాంటిది ఆదివారం రోజు ప్రభుత్వ సిబ్బందికి కూడా ఇబ్బంది లేకుండా 31 వ తేదీనే పింఛన్ల పంపిణీ పూర్తి చేసిన ఘనత నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని ఎన్డీయే ప్రభుత్వానికే దక్కిందన్నారు.

2024 ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ జనసేన బీజేపీ ల కూటమి హామీ ఇచ్చినట్టుగా అప్పటి వరకూ ముడు వేలు ఉన్న పింఛను సొమ్మును నాలుగు వేల రూపాయలకు ఏప్రెల్ నుంచే నాలుగు వేలు గా చేస్తామన్న వాగ్ధానం మేరకు కూటమి ప్రభుత్వంలో జులై ఒకటో తేదీన ఏప్రెల్ నుండి బకాయితో కలిపి ఏడు వేలు రూపాయలు ,వికలాంగుల పింఛన్ల ను రెట్టింపు చేసి మూడు నుండి ఆరువేలు గా చేసి పంపిణీ చేసి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మాట నిలబెట్టుకున్నారన్నారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ ఏరువా మల్లికార్జున రెడ్డి తెలుగుదేశం పార్టీ నాయకుడు బట్టు సుధాకర్ రెడ్డి జనసేన మండల కన్వీనర్ కేతి మురళి బీసీ సెల్ మండల అధ్యక్షులు కడిమెట్ల శ్రీనివాస యాదవ్ చంటి నీలూరు గోవిందు టిడిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# అన్న క్యాంటీన్‌కు రూ.20 వేలు విరాళం



**గిద్దలూరు పెన్ పవర్ ఆగస్టు 31**

గిద్దలూరు పట్టణంలోని ప్రశాంతి నగర్ లో గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి ని పట్టణానికి చెందిన అన్నపూర్ణ హోటల్ యజమానులు ఆవులమంద శ్రీనివాసులు 'రాయల రామాంజినేయులు మర్యాదపూర్వకంగా కలిసి అన్నక్యాంటీన్ కు తమ వంతు సహకారంగా రూ. 20 వేల రూపాయల చెక్కును ఎమ్మెల్యే ఆశోక్ రెడ్డికి శనివారం అందచేశారు. ఈ సందర్బంగా వారికీ ఎమ్మెల్యే అభినందనలు తెలియ చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు బిల్లా రమేష్ పాల్గోన్నారు.

# భారీ వర్షాల నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలి



**పీసీపల్లి పెన్ పవర్ ఆగష్టు 31**

రానున్న 48 గంటల్లో భారీ నుండి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపినట్లు ఎంపిడిఓ కె. శ్రీనివాసులు రెడ్డి తెలిపారు . వాతావరణ శాఖ సమాచారం మేరకు ఉన్నతాధికారులు ఆదేశాలు అనుసరించి ప్రతి గ్రామ పంచాయితీ నందు ఆయా గ్రామ పంచాయితీ కార్యదర్శులు అందుబాటులో ఉండి, గ్రామ పంచాయితీల పరిధిలో భారీ వర్షములు పై పర్యవేక్షణ చేసి, అవసరమైన తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించినట్లు తెలిపారు. అంతేకాకుండా ప్రతి గ్రామ పంచాయితీ పరిధిలో పల్లపు ప్రాంతములను గుర్తించి, నిలిచిన నీటిని బయటకు కొట్టించి పంచాయితీ పరిధిలోని అన్నీ రక్షిత మంచినీటి వనరులను, మినీ వాటర్ ట్యాంకులను పరిశుభ్రపరిచి, మంచి నీటితో నింపేవిధంగా చర్యలు తీసుకోవాలని కార్యదర్శులకు చెప్పారు. శివారు గ్రామములకు పరిశుభ్రమైన మంచినీరు అందేవిధంగా గ్రామీణ నీటి సరఫరా శాఖ, వారితో సంప్రదించి తగు చర్యలు తీసుకోవాలన్నారు. పారిశుద్య చర్యలు చేపట్టి, అంటువ్యాధులు ప్రబలకుండా, వైద్య శాఖ వారితో సంప్రదింపులు జరిపి, ఎప్పటికప్పుడు భారీ వర్షం పై టాం.... టాం.... (దండోరా ) ద్వారా గ్రామ ప్రజలకు తెలియజేయాలని సూచించారు. మరుగు కాలువల్లో చెత్తను తొలగించి, వర్షపు నీరు నిల్వ లేకుండా ప్రత్యేక చర్యలు చేపట్టాలన్నారు. శిథిలావస్థ లో ఉన్న భవనాలలో నివాసం ఉంటున్న ప్రజలను అప్రమత్తం చేసి, రెవిన్యూ సిబ్బంది సమన్వయం తో సురక్షిత మైన ప్రభుత్వ భవనముల లోనికి తరలించుటకు అవసరమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు.

# గిద్దలూరును ఆదర్శ నగర పంచాయతీగా తీర్చిదిద్దాలి

### నగర పంచాయతీలో పచ్చదనానికి శ్రీకారం చుట్టాలి.

### పట్టణంలో ట్రాఫిక్ సమస్యను పరిష్కరించాలి -గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల

**గిద్దలూరు పెన్ పవర్ ఆగస్టు 31**



గిద్దలూరు నగర పంచాయతీ కార్యాలయంలో శనివారం చైర్మన్ పాముల వెంకట సుబ్బయ్య అధ్యక్షతన జరిగిన సాధారణ సర్వసభ్య సమావేశంలో గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిద్దలూరు పట్టణాన్ని ఆదర్శ నగర పంచాయతీగా తీర్చిదిద్దాలని ముఖ్యంగా పట్టణంలో పచ్చదనానికి శ్రీకారం చుట్టి ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. పట్టణంలో ట్రాఫిక్ సమస్య పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని, వర్షాకాలం కావడంతో వీధుల్లో పరిశుభ్రతకు ప్రాధాన్యతనిస్తూ ఎప్పటికప్పుడు వీధులను పరిశుభ్రం చేయాలన్నారు, పట్టణంలోని సగిలేరు వాగు పరివాహక ప్రాంత ప్రజల రక్షణకు రిటైనింగ్ వాల్ ను అతి త్వరలోనే పూర్తి చేస్తామని, అదే విధంగా రాచర్ల రైల్వే గేట్ వద్ద వాహనదారులు ఎదుర్కొనుచున్న ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మాణానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు గిద్దలూరు పట్టణంలో అభివృద్ధికి ఎన్డీయే ప్రభుత్వం అన్నీ విధాలుగా సహకారం అందిస్తుందని అందుకు ప్రతీ ఒక్కరూ కృషి చేయాలన్నారు.. ఈ కార్యక్రమంలో గిద్దలూరు నగర పంచాయతీ చైర్మన్ పాముల వెంకటసుబ్బయ్య కమిషనర్ డి. వెంకటదాసు పట్టణ కౌన్సిలర్లు, కోఆప్షన్ మెంబర్స్ నగర పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి





**పొదిలి, పెన్ పవర్ ఆగస్టు 31**

రోడ్డు ప్రమాదంలో ఒక యువకుడు దుర్మరణం చెందిన సంఘటన పొదిలిలో శనివారం రాత్రి చోటు చేసుకుంది పట్టణ శివారులోని దర్శి రోడ్డు ప్రాంతంలో మోటార్ సైకిల్ పై వెళ్తున్న ఒక యువకుడిని ఒక బొలెరో వాహనం ఈ ప్రమాదంలో యువకుడు అక్కడికక్కడే మృతి చెందారు ప్రమాదంలో మరణించిన యువకుడు మండలంలోని ఆముదాలపల్లి కి చెందిన యువకుడిగా తెలిసింది ఈ సంఘటనపై పొదిలి పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతున్నారు

# ఏర్పేడు మండలంలో గున్నేరి కిషోర్ రెడ్డి భు ఆక్రమణల పై విచారణ చెయ్యాలి

### తెదేపా రాష్ట్ర కార్యదర్శి రెడ్డివారి గురవా రెడ్డి.



**పెన్ పవర్ – శ్రీ కాళహస్తి.ఆగష్ట 31**

గత అయిదేళ్ళ వైకాపా పాలనలో ఏర్పేడు మండలంలో వైసిపి ఇన్చార్జి గున్నేరి కిషోర్ రెడ్డి అక్రమాల పై సురేందర్ రాజు వీడియో భు అక్రమాలనుబవెలుగులోకి తేవడం జరిగింది. ఏర్పేడు మండలంలో తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో మీడియా సమావేశంలో సురేంద్ర రాజుకు సంబంధించిన భూములను గత ప్రభుత్వం హయాంలో అధికారాన్ని అడ్డం పెట్టుకొని కిషోర్ రెడ్డి నాటి శాసనసభ్యులు మధుసూదన్ రెడ్డి అండతో వారి పాసుబుక్కులు మార్చడం చాలా దుర్మార్గం అని రాష్ట్ర అధికార ప్రతినిధి రెడ్డివారి గురవారెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీకాళహస్తి నియోజకవర్గంలో గత అయిదేళ్ళ పాలనలో అన్యాయాల,అక్రమాలు,అరాచకాలు భూకబ్జాలు చేసిన వ్యక్తులు నాటి శాసనసభ్యుడి సన్నిహితులు, బంధువులు అని తెలియజేయడానికి నిదర్శనమే ఏర్పేడు మండలం మడిబాక పంచాయతీకి చెందిన రాజుల కండ్రిగ గ్రామవాసి సురేంద్ర రాజు వీడియోలో తెలిపిన అంశాలే వీరి అరాచకాలకు అక్రమాలకు భూకబ్జాలకు ప్రజాస్వామ్యాన్ని కూని చేయడానికి నిదర్శనంగా ఉందని అన్నారు. అదే విధంగా మండలంలో జరిగిన అక్రమాలకు,భూకబ్జాలకు బాధ్యుడు గున్నేరి కిషోర్ రెడ్డి అని తక్షణం సుమోటోగా స్వీకరించి పోలీసు అధికారులు క్రిమినల్ కేసులు పెట్టి వీరికి సహకరించినటువంటి అధికారుల మీద చర్యలు తీసుకోవాలని తెలుగుదేశం పార్టీ తరఫున డిమాండ్ చేస్తున్నామని తెలిపారు.

అదేవిధంగా మండలంలో ప్రస్తుత శాసనసభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డి పై గున్నేరి కిషోర్ రెడ్డి మధుసూదన్ రెడ్డి అండతో రాజ్యాంగేతర శక్తిగా వ్యవహరించి అక్రమ కేసులు నమోదు చేయించడం ఇతని దుర్మార్గానికి నిదర్శనం అన్నారు. తక్షణం సురేందర్ రాజు విషయంలో వీరిపై చర్యలు తీసుకుని బాధితులకు న్యాయం చేయవలసినదిగా అధికారులను మండల పార్టీ తరఫున కోరుతున్నామన్నారు. ఈ పత్రిక విలేకరుల సమావేశంలో రెడ్డి వారి గురువారెడ్డి తో పాటు సీనియర్ పార్టీ నాయకులు నాగేశ్వరరావు నియోజకవర్గ మహిళ అధ్యక్షురాలు కృష్ణవేణి,పార్లమెంట్ ఎస్సీ సెల్ అధికార ప్రతినిధి కేకే రమణ, మండల యువత అధ్యక్షులు గుణ యాదవ్, మండల బీసీ సెల్ అధ్యక్షులు మునియ్య, పార్టీ నాయకులు సదాశంకర్ మునేంద్ర యాదవ్ బాలాజీ మురళి కుమార్ మోహన్ రెడ్డి నవీన్ తిరుపాల్రెడ్డి లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

# జోరు వానలో పింఛన్దారులకు పెన్షన్ అందిస్తున్న సచివాలయ సిబ్బంది



**పెన్ పవర్,ఆగస్టు 31, సంతమాగులూరు**

ఒకపక్క ఎడతెరపి లేకుండా వర్షం జోరున కురుస్తున్న వర్షాన్ని సైతం లెక్కచేయకుండా ప్రతి గ్రామంలో సచివాలయ సిబ్బంది జోరు వానలో ఇంటింటికి వెళ్లి పింఛన్ దారులకు నగదు అందించారు. రాష్ట్ర ప్రభుత్వం సెప్టెంబర్ ఒకటవ తారీఖున అందించాల్సిన పింఛన్ డబ్బులు ఒకటవ తారీఖు ఆదివారం కావడంతో ఆగస్టు 31వ తేదీన శనివారం వృద్ధాప్య పెన్షన్ అందించాలని అధికారులను ఆదేశించడంతో వర్షాన్ని సైతం లెక్కచేయకుండా గ్రామ గ్రామంలో ఉన్న సచివాలయ సిబ్బంది నగదు పంపిణీ చేయడం జరిగింది.

# జనసేన వీర మహిళ కందుల లక్ష్మీకవిత ఆధ్వర్యంలో చీరల పంపిణీ





**కావలి పెన్ పవర్ ఆగస్టు 31**

రాష్ట్ర డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సెప్టెంబర్ రెండో తేదీన పుట్టినరోజు సందర్భంగా కావలి నియోజకవర్గం లో మూడు రోజులపాటు పుట్టినరోజు వేడుకలు నిర్వహించే అందులో భాగంగా శనివారం ఏరియా వైద్యశాల నందు కావలి నియోజకవర్గం జనసేన వీర మహిళ కందులలక్ష్మీకవిత ఆధ్వర్యంలో వైద్యశాలలో పనిచేస్తున్న శానిటేషన్ విభాగంలో మహిళలకు ఏరియా వైద్యశాల సూపర్డెంట్ డాక్టర్ పద్మావతి తో కలసివారికి చీరలను పంపిణీ చేశారు. వారు మాట్లాడుతూ, పవన్ కళ్యాణ్ ఇలాంటి పుట్టినరోజులు ఎన్నో జరుపుకోవాలని తెలిపారు. అలాగే సెప్టెంబర్ రెండో తేదీన అన్న క్యాంటీన్లో పేదలు ఒకరోజు భోజనం వితరణ చేసినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి కావలి ఏరియా వైద్యశాల డైరెక్టర్ పోబ్బా సాయివిటల్ పవన్ కళ్యాణ్ ఫ్యాన్స్ నియోజకవర్గం అధ్యక్షులు అలా శ్రీనాథ్ టౌన్ వైస్ ప్రెసిడెంట్ రవి కుమార్ శనిటరీ డిపార్ట్మెంట్ అధికారి రాగిణి వీర మహిళలు భవాని, అలా మాధురి, శిరీష జనసేన నాయకులు గుంటుపల్లి కృష్ణయ్య, నాని మహేంద్ర ,రాము, పవన్, భాస్కర్, జనసేన నాయకులు వీర మహిళలు పవన్ కళ్యాణ్ అభిమానులు వైద్యశాల సిబ్బంది పాల్గొన్నారు.

# పి ఎస్ ఆర్ ట్రస్ట్ వైద్యశాల ఆధ్వర్యంలో విద్యార్థులకు దంత వైద్య పరీక్షలు

**కావలి పెన్ పవర్ ఆగస్టు 31**




కావలిలో ప్రముఖ వైద్య నిపుణులు డాక్టర్ ఎన్. ప్రభాకర్ నాయుడు సూచనలతో విశ్రాంతి వసతి గృహ సంక్షేమ అధికారి భాష ఆధ్వర్యంలో శనివారం కావలి వెంగళరావు నగర్ లో ఉన్న ప్రభుత్వ గిరిజన గురుకుల బాలుర పాఠశాల నందు దంత వైద్య నిపుణులు డాక్టర్ వినయ్ వినోద్ బాబు పర్యవేక్షణలో ప్రిన్సిపాల్ ఎన్ శ్యాంసుందర్రావు వారి ఆహ్వానం మేరకు విద్యార్థులకు దంత వైద్య పరీక్షలు నిర్వహించారు. అనంతరం విద్యార్థులకు దంతాలను ఏ విధంగా పరిశుభ్రంగా ఉంచుకోవాలి దంతాలు అనారోగ్యానికి గురి అయితే డాక్టర్ సలహా మేరకు వైద్య పరీక్షలు ఏ విధంగా చేయించుకోవాలో అవగాహన సదస్సును నిర్వహించారు. విశ్రాంతి వసతి గృహ సంక్షేమ అధికారి భాష మాట్లాడుతూ, ప్రభుత్వ గిరిజన బాలుర ఆశ్రమ పాఠశాల ప్రిన్సిపల్ శ్యామ్సుధాకర్ వారి అభ్యర్థన మేరకు విద్యార్థులకు దంత పరీక్షలు నిర్వహించడం జరిగిందని, విద్యార్థులు ఆరోగ్య విషయంలో జాగ్రత్తలు వహించి, చదువుల విషయంలో కూడా శ్రద్ధ వహించి మంచి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని, చదువుకున్న పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని వారు తెలిపారు. ఇష్టపడి చదువుకొని అన్ని రంగాల్లో రాణిస్తూ, తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకురావాలని తెలిపారు. ప్రిన్సిపల్ మాట్లాడుతూ, ఆశ్రమ పాఠశాలకు మా పిలుపుమేరకు స్పందించి వచ్చిన డాక్టర్ ప్రభాకర్ నాయుడు దంత వైద్యులు వినయ్ వినోద్ బాబు మరియు భాషలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమ పాఠశాల సిబ్బంది వెంకట సాయి తదితరులు పాల్గొన్నారు.

# మాలకొండ ఆదాయం రూ 9. 75 లక్షలు

**వలేటివారిపాలెం పెన్ పవర్ ఆగష్టు 31**

అయ్యవారిపల్లి పంచాయతీ పరిధిలోని మాలకొండ లో వెలిసియున్న శ్రీ మాల్యాద్రి లక్ష్మీ నరసింహ స్వామి వారికి శనివారం భక్తుల నుండి వివిధ రూపాల ద్వారా రూ.9,75,538 ఆదాయం వచ్చినట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి కేబి శ్రీనివాసరావు తెలిపారు. ఆలయ అర్చకులు గౌరి శంకర్, నృసింహ చార్యులు స్వామివారిని అలంకరణ చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు.



# ఆర్టీసీ డ్రైవర్ అప్రమత్తం ప్రయాణికుల తప్పిన పెను ప్రమాదం



**బేస్తవారిపేట(అర్ధవీడు) ఆగస్టు 31:**

అర్ధవీడు మండలం కొత్తూరు గ్రామ సమీపంలో రోడ్డు ప్రమాదం పాపినేని పల్లె నుండి కంభం వెళ్తున్న ఆర్టీసీ బస్సు ప్రమాదానికి గురి అయినది. కొత్తూరు సమీపంలో మూల మలుపు దగ్గర కు రాగానే ఎదురుగా వస్తున్న వాహనాన్ని తప్పించేందుకు ఆర్టీసీ బస్సు డ్రైవర్ అప్రమత్తంగా వ్యవహరించడంతో బస్సులోని ప్రయాణికులకు పెను ప్రమాదం తప్పింది.ఈ ప్రమాదంలో ఎవరికి ఎటువంటి ప్రమాదం జరగ పోవడంతో ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు బస్సులో ఉన్న ప్రయాణికులను అత్యవసర ద్వారం ద్వారా బయటికి వచ్చారు.

## జేసీ సుబ్బారావు సేవలు ప్రశంసనీయం

**అత్యంత ఘనంగా జేసీ సుబ్బారావు పదవీ విరమణ మహోత్సవ వేడుకలు**







**చీరాల/బాపట్ల, ఆగస్టు 31,పెన్ పవర్**

బాపట్ల జిల్లా జా యింట్ కలెక్టర్ గా, సుబ్బారావు చేసిన సేవలు ప్రశంసనీయమ ని, పలువురు ప్రజా ప్రతినిధు లు, అధికారులు అన్నారు.బా పట్ల జిల్లా కలెక్టరేట్ కార్యాల యంలో, బాపట్ల జిల్లా జాయిం ట్ కలెక్టర్ సుబ్బారావు పదవీ విరమణ మహోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఎంపీ కృష్ణ ప్రసాద్, ఎమ్మెల్యేలు కొండయ్య, నరేంద్ర వర్మలు, జిల్లా కలెక్టర్ జె.వి.మురళి, తదితర ప్రజా ప్రతినిధులు, అధికారులు జా యింట్ కలెక్టర్ సుబ్బారావు దంపతులను ఘనంగా సన్మా నించి, ఆయన సేవలను కొని యాడి, ఆయనను అభినందిం చారు. కార్యక్రమంలో బాపట్ల జిల్లా కలెక్టర్ వెంకట మురళి, బాపట్ల ఎంపీ తెన్నేటి కృష్ణ ప్రసాద్, చీరాల శాసనసభ్యులు మద్దులూరి మాల కొండయ్య, బాపట్ల శాసనసభ్యులు వేగేశ న నరేంద్ర వర్మ రాజు తదితర ప్రజా ప్రతినిధులు,అధికారులు పాల్గొన్నారు.

## వర్షపు హోరు... పెన్షన్స్ పంపి ణీలో తగ్గని ఎమ్మెల్యే కొండ య్య జోరు...





**చీరాల, ఆగస్టు31,పెన్ పవర్**

హోరున వర్షం పడుతున్నా, ఏ మాత్రం తగ్గకుండా, పెన్షన్స్ పం పిణీలో యువకునిలా,ఎమ్మెల్యే కొండయ్య జోరుగా..., హుషా రుగా..., చీరాల నియోజకవర్గం లో పెన్షన్ల పంపిణీ చేశారు. సెప్టెంబర్ నెల పెన్షన్లన్నీ కూడా, సెప్టెంబర్ 1 ఆదివారం కావడం తో, ముందుగానే ఆగస్టు 31వ తేదీననే, లబ్ధిదారులకు ఇబ్బం ది లేకుండా, పెన్షన్లు ఇవ్వమని ముఖ్యమంత్రి నారా చంద్ర బా బు నాయుడు ఆదేశానుసారం, చీరాల నియోజకవర్గంలో ఎ మ్మెల్యే మద్దులూరి మాల కొం డయ్య, భారీ వర్షంలోనూ పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని, స్వయంగా లబ్ధిదా రులకు పెన్షన్స్ అందజేశారు. నియోజకవర్గ వ్యాప్తంగా ఉద యం ఆరు గంటల నుండే భారీ వర్షంలో కూడా లబ్ధిదారులకు పెన్షన్లు అందజేశారు.

# విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలి

**సమస్యలుంటే ఫోన్ చేయండి**

**మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించిన గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల**

**సమస్యలుంటే ఫోన్ చేయండి**

**గిద్దలూరు పెన్ పవర్ ఆగస్టు 31**

గిద్దలూరు మండలం, కృష్ణంశెట్టిపల్లె గ్రామంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో వన మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి పాఠశాల ప్రాంగణంలో మొక్కలు నాటిన అనంతరం, పాఠశాలలోని విద్యార్థులను కలిసి పాఠశాలలో సదుపా యాలు, తరగతి గదుల నిర్వహణ తదితర అంశాలను అడిగి తెలుసుకు న్నారు. పాఠశాల ప్రాంగణంలో ఎలక్ట్రికల్ సప్లై లైన్ ఉండటం వలన విద్యార్థులకు ఇబ్బంది కరంగా మారిందని పాఠశాల సిబ్బంది తెలియచే యగా, వెంటనే స్పందించిన ఎమ్మెల్యే అక్కడ ఉన్నటువంటి ఎలక్ట్రికల్ సప్లై లైన్ ను పాఠశాల ప్రాంగణం బయటకు మార్చాలని సంబంధిత ఎలక్ట్రికల్ ఏఈ ని ఆదేశించారు. పాఠశాలలో విద్యార్థులకు వడ్డిస్తున్న మధ్యాహ భోజనాన్ని పరిశీలించి విద్యార్థులతో కలిసి భోజనం చేశారు.. ఈ



సందర్భంగా వారు మాట్లాడుతూ పాఠశాలలో విద్యార్థులకు ఎటువంటి సమస్యలు లేకుండా చూడాలని నాణ్యమైన భోజనం అందించాలని పాఠశాల అభివృద్ధికి ఎటువంటి సహకారం అవసరమైన తన దృష్టికి తీసుకొని రావాలని, తాను ఈ క్షణమైన పాఠశాలలను సందర్శిస్తానని ప్రతీ పాఠశాలలో నాణ్యమైన విద్య, నాణ్యమైన ఆహారం అందించాలని, పాఠశాలల్లో విద్యార్థులకు ఏ సమస్య ఉన్న తనకు ఫోన్ ద్వారా తెలియచేయవచ్చునన్నారు.



ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ బుడతా మధుసూదన్, మాజీ ఎంపీటీసీ పాలుగుళ్ల ప్రతాప్ రెడ్డి, మండల ఎం.ఈ.ఓ లు కావడి వెంకటేశ్వర్లు, జింకా వెంకటేశ్వర్లు, డి.ఎఫ్.ఓ వై.వీ. నరసింహా రావు, పాఠశాల హెడ్మాస్టర్ మంజూరేఖ, స్కూల్ కమిటీ చైర్మన్ కమ్మగౌని వెంకట సుబ్బయ్య, మరియు స్థానిక నాయకులు ఉపాధ్యాయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఎన్డీయే మాటల ప్రభుత్వం కాదు.. చేతల ప్రభుత్వం

**ఒక రోజు ముందుగానే లబ్ధిదారులకు పెన్షన్లు అందచేత**

**జోరు వానలోనూ పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల**



**గిద్దలూరు పెన్ పవర్ ఆగస్టు 31**

రాష్ట్రంలో ఎన్నడూ లేని విధంగా ఒక రోజు ముందుగానే లబ్ధిదారులకు సామాజిక పెన్షన్లు పంపిణీ చేయటం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని ఎన్డీయే ప్రభుత్వంతోనే సాధ్యమైందని గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి అన్నారు. ప్రతీ నెల 1 న పంపిణీ చేస్తున్న పెన్షన్లు ఆదివారం సెలవు దినం కావటంతో ఒక రోజు ముందుగానే పెన్షన్లు పంపిణీ చేయాలని ప్రభుత్వం ఆదేశించటంతో, శనివారం ఉదయం జోరు వానలోనూ గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి గిద్దలూరు పట్టణంలోని 9వ వార్డులో



ఇంటింటికి వెళ్లి లబ్ధిదారులకు పెన్షన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆశోక్ రెడ్డి మాట్లాడుతూ ఎన్డీయే ప్రభుత్వం మాటల ప్రభుత్వం కాదని, చేతల ప్రభుత్వం అని రాష్ట్రంలో ఎన్నడూ లేని విధంగా రాష్ట్రవ్యాప్తంగా ఒక రోజు ముందుగానే పెన్షన్లు పంపిణీ చేయటం జరిగిందన్నారు. ప్రజలకు మంచి చేసే ప్రభుత్వాన్ని ప్రతీ ఒక్కరూ గుర్తుంచుకోవాలన్నా రు. ఈ కార్యక్రమంలో జనసేన ఇన్చార్జ్ బెల్లంకొండ సాయిబాబు, గిద్దలూరు నగర పంచాయతీ చైర్మన్ పాముల వెంకట సుబ్బయ్య, కమిషనర్ డి. వెంకటదాసు, పట్టణ అధ్యక్షులు సయ్యద్ శానేషా వలి, పట్టణ కౌన్సిలర్లు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఫింఛన్ లబ్ధిదారులకు పింఛను అందించిన రెడ్డివారి గురవా రెడ్డి




**పెన్ పవర్ – శ్రీ కాళహస్తి.ఆగష్టు 31**

రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలు మేరకు ఏర్పేడు మండలం ఏర్పేడు బండారుపల్లి మనసముద్రం మేర్లపాక మరియు ఆమందూరు పంచాయతీలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ కార్యక్రమాన్ని ఇంటింటికి వెళ్లి నాయకులు అధికారులతో కలిసి అందజేసిన రాష్ట్ర అధికార ప్రతినిధి రెడ్డివారి గురువారెడ్డి పెన్షన్ల పంపిణీ సందర్భంగా రెడ్డివారి గురువారెడ్డి మాట్లాడుతూ ఈ రోజు రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ప సుమారు 65 లక్షల మందికి 2700 కోట్ల రూపాయలు పెన్షన్ల కొరకు ఖర్చు చేస్తూ సచివాలయ సిబ్బంది ద్వారా నాయకుల పర్యవేక్షణలో ఇంటింటికి వెళ్లి ఎన్టీఆర్ భరోసా పెన్షన్ అందజేయడం సంక్షేమానికి పెద్దపీట వేస్తున్న నిదర్శనమే చంద్రబాబు నాయుడు పరిపాలన అన్నారు. అదేవిధంగా రాష్ట్రం ఇబ్బందుల్లో ఉన్న సుమారు మూడు మాసాలలో పదివేల కోట్ల రూపాయలు పెన్షన్లు ఖర్చు చేసిన ఘనత చంద్రబాబునాయుడు ప్రభుత్వానిది అని అన్నారు. క్షేత్రస్థాయిలో వెళ్లి స్వయంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు స్వయంగా లబ్ధిదారుని ఇంటి వద్దకే వెళ్లి పెన్షన్ అందజేయడం దేశ చరిత్రలో గర్వించే అంశమని అన్నారు. అదేవిధంగా మన జిల్లాలో రెండు లక్షల 67 వేల మందికి పెన్షన్ అందజేస్తున్నామన్నారు సంక్షేమానికి పెద్దపీట వేసే ప్రభుత్వం చంద్రబాబునాయుడు అన్నారు. పెన్షన్ పంపిణీ కార్యక్రమానికి విచ్చేసిన రెడ్డి వారి గురువారెడ్డిని నాయకులు శాలువాతో ఘనంగా సత్కరించారు. అదేవిధంగా మేర్లపాక సచివాలయంలో అధికారులతో సమావేశమై గ్రామ అభివృద్ధి తదితర అంశాలు గురించి చర్చించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధికార ప్రతినిధి రెడ్డివారి గురువారెడ్డి తోపాటు నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు కృష్ణవేణి,పార్లమెంట్ ఎస్సీ సెల్ అధికార ప్రతినిధి కేకే రమణ,పార్లమెంట్ బిసి ఉపాధ్యక్షుడు రాచేటి సుబ్రహ్మణ్యం,యూనిట్ ఇంచార్జ్ మండల బీసీ సెల్ అధ్యక్షులు మునయ్య, యువత అధ్యక్షులు స్థానిక సర్పంచ్ బాల గురునాథ్ యాదవ్, మాజీ సర్పంచ్ శివశంకర్ రెడ్డి,పార్టీ నాయకులు మునీంద్ర యాదవ్, సదాశంకర్ గోపాల్ రెడ్డి, శివారెడ్డి,నిరంజన్,బాలాజీ,మురళి కుమార్, మోహన్ రెడ్డి,తులసి నారాయణ శెట్టి నవీన్ లోకేష్ మరియు పంచాయతీ కార్యదర్శులు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## 27వ రోజుకు చేరిన శ్రావణమాస పూజలు





**భట్టిప్రోలు, పెన్ పవర్ ఆగస్టు 31:**

శ్రావణమాస పర్వదినా ల సందర్భంగా 27వ రోజైన శనివారం పారాయణ కార్యక్రమం బూర్లె విజయకుమార్– ధర్మపత్ని రోజారాణి దంపతుల గృహములో భక్తిశ్రద్ధలతో జరిగిందని శుక్రవారోత్సవ కమిటీ ప్రధాన నిర్వాహకురాలు బూర్లె అరుణకుమారి అన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మానవుడు తన ధర్మాన్ని మరిచిపోకూడదని అరుణ కుమారి అన్నారు. ఏ వ్యక్తి అయినా తన స్వార్థం కొరకు పదిమందిని ఇబ్బంది కలిగించటం ధర్మం కాదని, తాను ఇబ్బందిపడిన పదిమంది కోసం తపన కలిగిన వాడు, భగవంతుని అనుగ్రహాన్ని పొందగలుగుతాడని పేర్కొన్నారు. లోకములో తన సంస్కృతిని సాంప్రదాయాన్ని ధర్మాన్ని అనుసరించేవాడు తన జన్మను సార్ధకత చేసుకోగలుగుతాడన్నారు. ధర్మో రక్షతి రక్షితః ఈ పూజా కార్యక్రమంలో బూర్లె సుగుణవతి, కన్యక,స్వరూపారాణి, గృహలక్ష్మి,హేమలత, బూరెల ధనలక్ష్మి, ఆత్మూరి సునీత, మద్దుల నలిని,శ్రీవాణి, సూర్య ప్రభ,శశికళ మరియు కమిటీ సభ్యులు భక్తులు పాల్గొన్నారు.

## తుఫాను పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**– ప్రభుత్వ హెచ్చరికలను తేలిగ్గా తీసుకోవద్దని మనవి.**

**– జనసేన జిల్లా కార్యదర్శి అనురాధ.**



**భట్టిప్రోలు పెన్ పవర్ ఆగస్టు 31:**

బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం మరింతగా తీవ్ర రూపం దాల్చే ప్రమాదం ఉన్న నేపథ్యంలో వేమూరు నియోజకవర్గ ప్రజలు, ముఖ్యంగా కృష్ణా నది పరివాహక ప్రాంత లంక గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని గుంటూరు ఉమ్మడి జిల్లా జనసేన పార్టీ కార్యదర్శి సోమరౌతు అనురాధ కోరారు.శనివారం భట్టిప్రోలు విలేకరులతో ఆమె మాట్లాడుతూ మాగాణి భూముల్లో వరి పైర్లు వెదజల్లి ఎక్కువ రోజులు కాకపోవటంతో భూముల్లో నీరు చేరే ప్రమాదం ఉన్న నేపథ్యంలో నీరు బయటకు తీసే ప్రక్రియను రైతులు చేపట్టాలన్నారు. సామూహికంగా రైతులు సమిష్టిగా మురుగు కాలువలకు నీరు వెళ్లే విధంగా చర్యలు చేపట్టాలన్నారు.కృష్ణా నది లంక గ్రామాలలోని పల్లప్రాంత ప్రజలు ప్రభుత్వ అధికారులకు సహకరించి వారి సూచనలను పాటించాలన్నారు. వేమూరు అసెంబ్లీ శాసనసభ్యులు నక్కా ఆనందబాబు సూచనలమేర అధికారులు అప్రమత్తమై లోతట్టు ప్రాంత ప్రజలకు పలు సూచనలు సలహాలు ఇవ్వనున్నట్లు ఆమె పేర్కొన్నారు.గత ఐదు సంవత్సరాల కాలంలో మన మెరుగని రీతిలో కూటమి ప్రభుత్వం వృద్ధాప్య వితంతు వికలాంగ పింఛన్లు 31వ తేదీన ఇవ్వటం అవ్వ–తాతల మో ములో చిరునవ్వులు వెల్లివిరిశాయన్నారు. మునుముందు రానున్న రోజుల్లో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ల నేతృత్వంలో ని కూటమి ప్రభుత్వం ప్రజారంజక పాలన సాగిస్తుందని అనూరాధ ఆశాభావం వ్యక్తం జేశారు.

# వర్షాన్ని సైతం లెక్కచేయకుండా ఇళ్ల వద్దే ఫించన్ పంపిణీ

**కొనకనమిట్ల పెన్ పవర్ ఆగస్టు 31**

కొనకనమిట్ల మండలంలోనీ అన్ని గ్రామాలలో శనివారం ఎన్టీఆర్ భరోసా ఫించన్లు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. సెప్టెంబర్ 1 వ తేది ఆదివారం కావడంతో ఒక రోజు ముందుగానే ఫించన్లు పంపిణీ చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు శనివారం ఉదయం 6 గంటల నుంచే ప్రతి గ్రామంలో ఫించన్లు పంపిణీ కార్యక్రమం చేపట్టినట్లు ఎంపిడిఓ శ్రీనివాస మూర్తి తెలియచేశారు.మండలంలో ఎడతెరిపి లేకుండా వర్షం కురుస్తున్నప్పటికి వర్షాన్ని సైతం లెక్కచేయకుండా అర్హులైన ప్రతి ఒక్కరికీ సచివాలయం సిబ్బంది ఫించన్లు పంపిణీ చెయ్యడం పట్ల మండలంలోని



ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ...ప్రభుత్వానికి,సచివాలయం సిబ్బందికి ధన్యవాదాలు తెలియచేశారు.మండలంలోని అన్ని సచివాలయాల పరిధిలో 92% ఫించన్లు పంపిణీ పూర్తి చేసినట్లు ఎంపిడిఓ తెలిపారు.మండలం మొత్తం మీద 6476 ఫించన్ లబ్ధిదారులు ఉన్నట్లు శనివారం 5925 మంది లబ్ధిదారులకు ఫించన్ పంపిణి చేసినట్లు తెలిపారు.వివిధ కారణాలతో అందుబాటులో లేని మిగతా 551 మంది లబ్ధిదారులకు సెప్టెంబర్ 2 వ తేదీన అనగా సోమవారం పంపిణీ చేయనున్నట్లు తెలియచేశారు.ఈ కార్యక్రమంలో సచివాలయం సిబ్బంది,ఫించన్ లబ్ధిదారులు పాల్గొన్నారు.

# తెలుగుదేశం హయాంలోనే పేదల అభివృద్ధి

## సాంఘీక సంక్షేమ శాఖమంత్రి డోలా బాల వీరాంజనేయస్వామి





**స్టాఫ్ రిపోర్టర్ యర్రగొండపాలెం పెన్ పవర్ ఆగష్టు 31**

బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి పాటుపడుతు, అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలను అందిస్తు, పేదల అభివృద్ధికి పాటు పడేది తెలుగుదేశం ప్రభుత్వమని రాష్ట్ర సాంఘీక సంక్షేమ శాఖమంత్రి డోల బాలవీరాంజనేయస్వామి అన్నారు.శనివారం పెద్దారవీడు మండలంలోని దేవరాజుగట్టు గ్రామంలో సర్పంచ్ మెట్టులక్ష్మిదేవి,టిడిపి మండల అధ్యక్షులు మెట్టు శ్రీనివాసరెడ్డి ఆద్వర్యంలో ఎన్టీఆర్ భరోసా పథకం పెన్షన్లను లబ్దిదారులకు మంత్రి డోలా భాలవీరంజనేయస్వామి అందజేసారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతు ఎన్నికల మ్యానిఫెస్టోలో ఇచ్చిన వాగ్దానం మరవక మూడువేల పెన్షన్ ను నాలుగువేల రుపాయలకు పెంచి అందజేస్తున్న చంద్రన్న ప్రభుత్వం పేదల పక్షమని అన్నారు.రాష్ట్ర చరిత్రలో పెద్దఎత్తున ఒకటవ తారిఖుకు ముందే పెన్షన్లు అందజేయడం చారిత్రాత్మకమని అన్నారు.గత ప్రభుత్వం కల్లబొల్లి మాటలతో వంతుల వారిగా పెన్షన్ల మోసం చేసిందని,తెలుగుదేశం ప్రభుత్వం 15 రోజులలోనే నాలుగువేల రుపాయలు పెంచిందని అన్నారు.విభిన్న ప్రతిభావంతులకు మూడువేలనుండి ఆరువేలు,దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న వారికి అయిదువేలనుండి పదివేలుధీనస్దితిలో ఉన్నవారికి అయిదునుండి పదఅయిదువేలు,పెన్షన్ పెంచి ఇవ్వడం జరుగుతుందని అన్నారు.రాష్టంలో ఉచిత ఇసుక విధానాన్ని తీసుకురావడం జరిగిందని,నిరుధ్యోగ యువతకు నైపుణ్య శిక్షణ కార్యక్రమాలు అమలు చేస్తున్నామని తెలిపారు.రాష్టంలోని అన్ని సంక్షేమ వసతి గృహాల్లో మౌలిక వసతులకల్పనకు ప్రత్యేక శ్రద్ధతీసుకుంటున్నామని తెలిపారు.జిల్లాలో మొత్తం 2 లక్షల 91వేల534 లబ్దిదారులకుఈ రోజు 199 కోట్ల రుపాయల పెన్షన్లను అందిస్తున్నామని తెలిపారు.యర్రగొండపాలెం నియోజకవర్గంలో 36,581మందికి,25 కోట్ల రుపాయలఎన్టీఆర్ భరోసాపథకం క్రింద పించన్లను అందిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలోయర్రగోండపాలెం టిడిపి నియోజకవర్గ ఇన్ చార్జి గూడూరి ఎరిక్షన్ బాబు, ఎంపిటిసి దండవెంకటరవణమ్మ,మాజి అధ్యక్షులు గొట్టం శ్రీనివాసరెడ్డి,జిల్లా తెలుగుదేశం పార్టి అధ్యక్షులు గుమ్మ గంగరాజు,మాజి జడ్ పిటిసి జడ్డారవి,యర్రగొండపాలెం మండల పార్టి అధ్యక్షులు చేకూరి సుబ్బారావు,సర్పంచ్ మంత్రునాయక్ ,పుల్లలచెరువు మండల పార్టి నాయకులు బోగోలు సుబ్బారెడ్డి, జిల్లా బిసి నాయకులు తోటా మహేష్ నాయుడు,తదితరులు పాల్గోన్నారు.

## సబ్ జైల్ ను తనికీ చేసిన అడిషనల్ జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ బి.మేరీ సారా ధానమ్మ





**గిద్దలూరు పెన్ పవర్ ఆగస్టు 31**

గిద్దలూరు పట్టణంలోని సబ్ జైల్ ను అడిషనల్ జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ బి.మేరీ సారా ధానమ్మ శనివారంనాడు సందర్శించారు. విచారణ ఖైదీలను వారి కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. వారికి బెయిల్ అప్లికేషన్ వేసుకునే హక్కు ఉందని తెలియజేశారు. సబ్ జైల్లో వారికి అందుతున్న సదుపాయాలను అడిగి తెలుసుకున్నారు. న్యాయమూర్తులు గాని, లీగల్ ఎయిడ్ క్లినిక్ న్యాయవాది గాని సబ్ జైలును సందర్శించినప్పుడు వారికి తమ సమస్యలను తెలుపుకోవచ్చున్నారు. దోమల నివారణకు చర్యలు చేపట్టవలసినదిగా జైల్ అధికారులను ఆదేశించారు. ఆర్థిక స్తోమత లేని వారికి వారి కేసులను వాదించడానికి ఉచిత న్యాయవాదిని పొందవచ్చు అని తెలియజేశారు. క్షణికావేశంలో తప్పిదాలు చేయవద్దని, ఏమైనా సమస్యలు ఉంటే ప్రశాంతంగా ఆలోచించి నిర్ణయాలు తీసుకోవాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో సబ్ జైల్ హెడ్ వార్డెర్ పి. రవీంద్రనాథ్ ,పారా లీగల్ వాలంటీర్ అద్దంకి. మధుసూధనరావు,జైలు సిబ్బంది మరియు విచారణలో ఉన్న ఐదు మంది ఖైదీలు పాల్గొన్నారు.

## ప్రజలు అప్రమత్తంగా ఉండాలి





**వేటపాలెం, పెన్ పవర్ , ఆగస్టు 31**

ఎడతెరిపి లేకుండా భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో శనివారం వేటపాలెం మండలంలోని పలు కాలనీలు,లోతట్టు ప్రాంతాలను ఎస్సై వెంకటేశ్వర్లు సందర్శించి ప్రజల బాగోగులు అడిగి తెలుసుకున్నారు.వారికి తగు జాగ్రత్తలు చెప్పడంతో పాటు ప్రమాదకర పరిస్థితులు ఎదురైతే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు.ఒకవేళ ఎవరైనా నిరాశ్రయులైతే పునరావాస కేంద్రాలను కూడా సిద్ధంగా ఉంచామని,పోలీసులు సదా అందుబాటులో ఉంటారని ఎస్సై చెప్పారు.

# జోరువానలోనూ పింఛనుదారులకు భరోసా

### తొలిరోజు మండలంలో 94.5 శాతం పంపిణీ -నిరంతరం పర్యవేక్షణ చేసిన ఎంపీడీఓ





**గుడ్లూరు, పెన్ పవర్, ఆగస్టు 31:**

జోరువానను సైతం లెక్కచేయకుండా, తెల్లవారుజామునే గడప గడపకు వెళ్ళి పింఛనుదారులకు పెన్షన్లు అందజేసి, వారి ముఖాల్లో చిరునవ్వులు విరభూయించిన సిబ్బంది పనితీరును పలువురు అభినందిస్తున్నారు. మండలంలోని పదహారు సచివాలయాల పరిధిలో ఉన్న 24 పంచాయితీల్లో ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమం శనివారం ముమ్మరంగా జరిగినది. ప్రతి నెల ఒకటో తేదీనే పింఛన్లు ఇవ్వాలని నూతన రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకున్న సంగతి తెలిసిందే. దీనికి తగ్గట్టుగానే పింఛన్లు అందజేస్తుంది. అయితే సెప్టెంబర్ 1వ తేదీన ఆదివారం కావడంతో పింఛన్లను ఒక రోజు ముందుగానే అంటే 31వ తేదీనే పంపిణీ చేయాలని నిర్ణయించింది. ప్రభుత్వం నిర్ణయించినట్టుగానే ఈ ఉదయం నుంచి పింఛన్ల పంపిణీ శరవేగంగా కొనసాగింది. ఒకవైపు జోరువాన కురుస్తున్నా సిబ్బంది గొడుగులు, రెయిన్ కోట్ లు ఉపయోగించి సచివాలయ సిబ్బంది, అంగన్వాడీ సిబ్బంది తదితరులు ఇంటింటికి తిరిగి వివిధ రకాల పింఛన్లను పంపిణీ చేశారు. తొలిరోజు వరకు మండలం పరిధిలో మొత్తం 94.5 శాతం పింఛన్ల పంపిణీ పూర్తయిందని ఎంపీడీఓ రాజశేఖర్ తెలిపారు. ఈ పింఛన్ల పంపిణీలో సచివాలయ సిబ్బందితో పాటు స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు స్వయంగా పాల్గొన్నారు. ప్రస్తుతం వాయుగుండం ప్రభావంతో జోరు వర్షాలు పడుతున్నందున పింఛన్ల పంపిణీకి కొంత ఆటంకం ఏర్పడుతుందనే ఉద్దేశ్యంతో రాష్ట్ర ముఖ్యమంత్రి ఒకటి, రెండు రోజుల్లో పంపిణీ పూర్తిచేసే వెసులుబాటు కల్పించినప్పటికీ, లబ్ధిదారులను ముఖ్యంగా ముసలివారిని దృష్టిలో ఉంచుకొని మండలంలో సిబ్బంది తొలిరోజే దాదాపు 95 శాతం వరకు పంపిణీ చేశారు. మిగిలిన పింఛనుదారులు కొందరు ఊర్లకు వెళ్లి ఆయా గ్రామాలలో లేకపోవడం, కొందరు ఆరోగ్య సమస్యల నిమిత్తం వేరే ప్రాంతాలలో హాస్పిటల్స్ కు వెళ్లి ఉండటం తదితర కారణాల వలన, అటువంటి వారికి తొలిరోజు పంపిణీ చేయలేక పోవడం జరిగినదని ఎంపీడీఓ రాజశేఖర్ తెలియజేశారు.

# కావలి ఆర్టీసీ డిపోలో కార్మిక పరిషత్ ఆవిర్భావం

### నూతన కమిటీని ప్రకటించిన రాష్ట్ర నాయకత్వం




**కావలి పెన్ పవర్ ఆగస్టు 31:**

ఆర్టీసీ బలోపేతానికి టీడీపీ, చంద్రబాబు అభిమానులైన కార్మికులు తెలుగునాడు ట్రేడ్ యూనియన్ కౌన్సిల్ ( టి యన్ టి యూ సి ) అనుబంధ కార్మిక పరిషత్ లో సభ్యులుగా చేరాలని ఆ యూనియన్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి వై శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. శనివారం స్థానిక ఆర్టీసీ డిపోలో కార్మికులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధానకార్యదర్శి వై శ్రీనివాసరావు మాట్లాడుతూ, గత ప్రభుత్వ హయాంలో ఒక్క క్రొత్త బస్సు కూడా కొనుగోలుచేయలేదని, కార్మికులకు ఇవ్వవలసిన భత్యాలను ఇవ్వలేదని, పరోక్షంగా ఆర్టీసీ నిర్వీర్యం చేసారని పేర్కొన్నారు. ఆర్టీసీ మనుగడను, కార్మికహక్కులను కాపాడుకోడానికి కార్మికపరిషత్ ను బలపరచాలని అన్నారు. ఈ సందర్బంగా కావలి డిపో కమిటీని ప్రకటించి, డిపో మేనేజర్ రాపూరు శ్రీనివాసులుకు పరిచయం చేసారు. డిపో కమిటీ సలహాదారులుగా సీనియర్ కార్మిక నాయకుడు గురజాల నాగేశ్వరావు, అధ్యక్షులుగా కె .వి రమణయ్య, డిపో కార్యదర్శిగా కె. శ్రీనివాసులు, ఉపాధ్యక్షులుగా యం. సూరిబాబు, సహాయకార్యదర్శిగా సింహాద్రి, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా బ్రహ్మారెడ్డి, మరో పదిమందిని కార్యవర్గ సభ్యులుగా నియమించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు శేషగిరిరావు, వర్కింగ్ ప్రెసిడెంట్ వై రాము, ప్రచారకార్యదర్శి వై రమేష్, కోశాధికారి సురేంద్ర, నెల్లూరు రీజియన్ ప్రచారం కార్యదర్శి కామేశ్వరరావు, డిపో కార్మిక నాయకులు పరిటాల శేషయ్య, రాంప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

### పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న

# టిడిపి నాయకులు ఉప్పుగుండ్ల సురేష్

**పెన్ పవర్ పామూరు, ఆగస్ట్ 31**

మండలంలోని వర్గం పల్లి గ్రామం నందు శనివారం పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న టిడిపి నాయకులు ఉప్పుగుండ్ల సురేష్ . ఈ సందర్భంగా ఉప్పుగుండ్ల సురేష్ మాట్లాడుతూ సెప్టెంబర్ 1న ఆదివారం సెలవు కావడంతో ఒక రోజు ముందుగానే పెన్షన్లు పంపిణీ చేయాలని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసిందని పెన్షన్ పంపిణీ చేశారని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప్పుగల్లు సురేష్ నాయుడు .బైరెడ్డి సుధాకర్ రెడ్డి. బైరెడ్డి వెంకటేశ్వర్ రెడ్డి. కందుల రమణయ్య. చాలా సుబ్బారావు. నాయబ్ రసూల్. రవి సూరయ్య ,తదితరు టిడిపి నాయకులు పాల్గొన్నారు.



# రోడ్డు ప్రమాదంలో గాయపడిన బుల్లెట్ భాషా మృతి

**నల్లగుంట్లలో నెలకొన్న విషాదం.**

**గురువారం రాత్రి కొమరోలు డ్రీమ్ రెస్టారెంట్ సమీపంలో ద్విచక్ర వాహనం అదుపు తప్పి బుల్లెట్ భాషా కు తీవ్ర గాయాలు.**

**నంద్యాల శాంతిరాం ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శనివారం మృతి**





**కొమరోలు పెన్ పవర్ ఆగస్టు 31**

కొమరోలు గ్రామం వెలుపల గల డ్రీమ్ రెస్టారెంట్ సమీపం లోని బాలిరెడ్డి పల్లె క్రాస్ రోడ్డు వద్ద గల ప్రధాన రహదారి మలుపులో గురువారం రాత్రి బుల్లెట్ వాహనం అదుపుతప్పి బోల్తా పడిన సంఘటనలో తీవ్రంగా గాయపడిన నల్లగుంట్ల గ్రామానికి చెందిన బుల్లెట్ భాషా శనివారం మృతి చెందారు. కొమరోలు మండలం నల్లగుంట్ల గ్రామానికి చెందిన బుల్లెట్ భాషా తన బుల్లెట్ వాహనంపై గురువారం రాత్రి కొమరోలు కు వచ్చి తిరిగి వెళుతుండగా డ్రీమ్ రెస్టారెంట్ సమీపంలో బాలిరెడ్డిపల్లె క్రాస్ రోడ్డు వద్ద గల ప్రధాన రహదారి మలుపులో బుల్లెట్ వాహనం అదుపుతప్పి బోల్తా పడింది .ఆ సంఘటనలో బుల్లెట్ భాషకు తలకు శరీర భాగాలకు తీవ్ర గాయాలయ్యాయి. ఆ మేరకు అతనిని గిద్దలూరు తరలించి ప్రధమ చికిత్స అనంతరం మెరుగైన చికిత్స కోసం నంద్యాలలోని శాంతిరాం ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతున్న బుల్లెట్ భాషా శనివారం తెల్లవారుజామున మృతి చెందినట్లుగా ఆయన కుటుంబ సభ్యులు తెలిపారు. బుల్లెట్ భాషా కు భార్య ఇద్దరు కుమార్తెలు ఒక కుమారుడు ఉన్నారు. భాష అదే గ్రామానికి చెందిన యువతీతో వివాహం చేసుకోవడంతో భాష మృతితో రెండు కుటుంబాలలోను, నల్లగుంట్ల గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

## బంగాళాఖాతంలో అల్పపీడనం-లోతట్టు ప్రాంతాలు జలమయం





**భట్టిప్రోలు పెన్ పవర్ ఆగస్టు 31:**

బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం ప్రభావంతో మండలంలో కురుస్తున్న భారీ వర్షాలకు లోతట్టు ప్రాంతాల్లో వర్షపు నీరు భారీగా చేరుకుంది. అలాగే మండల వ్యాప్తంగా సాగుచేసిన వరి పొలాలు ఆదిలోనే ముంపుకు గురయ్యాయి.దీంతో రైతాంగం ఆందోళనచెందుతున్నారు. కృష్ణ నదిపరివాహ లంక గ్రామాలు కూడా కృష్ణ బ్యారేజ్ నుండి అధికారులు దిగువకు విడుదల చేసిన వరద నీటి ప్రవాహం ఏ సమయంలో ముంపుకు గురి చేస్తుందొనని భయాందోళన చెందుతున్నారు. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షం కారణంగా పల్లపు ప్రాంతాలలోని గృహాలలో వర్షపు నీరు చేరి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. తుఫాన్ తీరం దాటేకొద్ది ఈదురు గాలులు వీచే అవకాశం ఉందని అధికారులు తెలియజేస్తున్న నేపథ్యంలో ఎటువంటి వైపరీత్యాన్ని చవిచూడాల్సి వస్తుందో నని ప్రజలు,రైతులు, ఆందోళన చెందుచున్నారు.

## ఘనంగా కామ్రేడ్ మక్కెన కోటయ్య 19వ వర్ధంతి సభ

**గుడ్లూరు, పెన్ పవర్, ఆగస్టు 31:**

కందుకూరు ప్రాంతంలో ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ సంఘ వ్యవస్థాపకులుగా పేరెన్నికగన్న కామ్రేడ్ మక్కెన కోటయ్య 19వ వర్ధంతి సందర్భంగా ఆయన సంస్మరణ సభను యుటిఎఫ్, గుడ్లూరు మండలశాఖ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సంధర్భంగా కామ్రేడ్ కోటయ్యకు ఘన నివాళులు అర్పించారు. పలువురు వక్తలు పాల్గొని ఆయన సేవలను కొనియాడారు. యుటిఎఫ్ సీనియర్ నాయకులు ముప్పరాజు కోటేశ్వరరావు సంఘ వ్యవస్థాపకులు ఏర్పరచిన సంఘ లక్ష్యాలు, సిద్ధాంతాలకు అనుగుణంగా ప్రతి కార్యకర్త పనిచేయాలని ఈ సంధర్భంగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యూటీఎఫ్ నాయకులు, పలువురు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.




On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, Published at D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Printed by GANTYADA APPARAO, Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLICATIONS, D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Editor: G.APPARAO, (Responsible for selection of news under the PRB Act ) RNI : APTEL/2014/58046 e-mail:penpower9@gmail.com

# మాజీ మంత్రి వాస్తు కోసం నిబంధనలు తుంగలో తొక్కారు....

## మున్సిపల్ ఫ్లోర్ లీడర్ గంగా శ్రీనివాసరావు -ఆక్రమణల తొలగింపులో వివక్ష...

## మున్సిపల్ సాధారణ సమావేశంలో కౌన్సిల్ సభ్యుల అధికారులను నిలదీత

**చిలకలూరిపేట పెన్ పవర్ ప్రతినిధి ఆగస్టు 31**

మున్సిపల్ సాధారణ సమావేశం మైలవరపు గుండయ్య కౌన్సిల్ హాలులో శనివారం మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని అధ్యక్షతన జరిగింది. ఎజెండాలోని అంశాలను చదవడం పూర్తి కాగానే ప్రజా సమస్యలపై టీడీపి మున్సిపల్ ఫ్లోర్ లీడర్ గంగా శ్రీనివాసరావు. టీడీపి కౌన్సిలర్ లు బేరింగ్ మౌలాలి.జంగా సుజాత. కూనాల ప్రమీల. బిట్ర రాజేంద్ర. కొత్త కుమారి.రాయని హరిత . అధికారులను నిలదీశారు. ముందుగా ఆక్రమణల తొలగింపు పై పదోవార్డు కౌన్సిలర్ బేరింగ్ మౌలాలి లేచి ఆక్రమణలపై విమర్శలు ఎక్కుపెట్టారు.

**ఆక్రమణల తొలగింపులో వివక్ష...**

ఆక్రమణల తొలగింపులో వివక్ష చూపుతున్నారని, అధికారులు డబ్బులు తీసుకొని కొంతమంది ఆక్రమణలను తొలగించటం లేదని ఆరోపించారు. కేబీ రోడ్డులో ఆక్రమణలు తొలగిస్తున్న మున్సిపల్ అధికారులకి కలెక్టర్ కాంప్లెక్స్ వద్ద ఉన్న చెట్లు కనబడలేదా బేరింగ్ మౌలాలి రేకుల షెడ్డు కనబడిందా.? ఆయన కలెక్టర్ అయితే నేను ప్రజా ప్రతినిధిని. అయిన కేబీ రోడ్డులో నా షాపే కనబడుతుంద. మెయిన్ బజార్. కళా మందీర్ సెంటర్ . నరసరావుపేటరోడ్డు, పట్టణంలోని ఇతర ప్రాంతాలలో ఆక్రమణలపై ఎందుకు దృష్టిసారించటం లేదని నిలదీశారు. ఇందుకు మున్సిపల్ కమిషనర్ సీహెచ్ గోవిందరావు సమాధానం ఇస్తూ ముందుగా కేబీ రోడ్డువైపు నుంచి ఆక్రమణలు తొలగిస్తున్నామని,అనంతరం పట్టణంలోని అన్ని ప్రాంతాల్లో అక్రమణలు తొలగిస్తామని వెల్లడించారు. సిబ్బంది కొరత వల్ల కేబీరోడ్డులోనూ అన్ని అక్రమణలు తొలగించలేదని వివరణ ఇచ్చారు. ఈ సందర్భంగా కమిషనర్, కౌన్సిలర్ బేరింగ్ మౌలాలి మధ్య స్వల్ప వివాదం చోటు చేసుకుంది. మున్సిపల్ కమిషనర్ గోవిందరావు ప్రమాదాలు జరుగుతున్నాయి ఆక్రమణలు తొలగించమని మీరే అంటున్నారు. ఆక్రమణలు తొలగిస్తుంటే మీరు సహకరించక పోతే ఎలా అని బేరింగ్ మౌలాలి ప్రశ్నించారు. ఆక్రమణల తొలగింపు కి సహకరిస్తాను అని మౌలాలి తెల్పటంతో ఆ వివాదం సద్దుమణిగింది.అనంతరం అనధికార ట్యాప్ ల లెక్కలు తేల్చారా కమిషనర్ సారు అని సూటిగా ప్రశ్నించిన బేరింగ్ మౌలాలి.కుక్కల నియంత్రణ పై ఏమి చర్యలు తీసుకున్నారు వాటి గురించి అడుగుతుంటే కుక్కల కౌన్సిలర్ అని హేళన చేస్తున్నారనీ మీలో మాత్రం చలనం లేదని









ఏది అడిగినా కాలయాపన చేయటమేనా..? మున్సిపల్ నిధులు కాజేసిన గంగా భవాని విషయం ఏమీ చేశారో లాంటి తదితర అంశాలపై కూడా ప్రశ్నల వర్షం కురిపించారు. మాజీ మంత్రి వాస్తు కోసం నిబంధనలు తుంగలో తొక్కారు. మున్సిపల్ ఫ్లోర్ లీడర్ గంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ మాజీమంత్రి కట్టిన ఇంద్రభవనాన్ని తలపించే నివాసం వాస్తు కోసమని నిభందనలు తుంగలో తొక్కడం వల్ల కొండ్రపాడు.జిడ్డు కాలని.పొలిరెడ్డి పాలెం ఎన్టీఆర్ కాలనీలు జలమయం అయ్యాయి అని మున్సిపల్ ఫ్లోర్ లీడర్ గంగా శ్రీనివాసరావు ఆరోపించారు.ఇదే విషయం పైన గతంలో మేము అభ్యంతరం తెలిపేమని సమావేశం దృష్టికి తెచ్చారు. అనాడు ఎవరు ఎవరైతే నిభందనలు మార్చి సుమారు 25 లక్షల రూపాయలు ప్రజాధనం ఖర్చు పెట్టీ పాత కాల్వలను మూసివేసి మురుగు కాల్వలు ప్రవాహ దిశను మార్చారో ఆ టౌన్ ప్లానింగ్ అధికారులు కావచ్చు మరేఏవరైనా కావచ్చు చర్యలు తీసుకోని ఆ కాలని

ల ముంపు సమస్యను పరిష్కరించాలని అధికారులను కోరారు..టీడీపి కౌన్సిలర్లు. కో ఆప్షన్ మెంబర్ బీదా మస్తాన్ రావు .ఆక్రమణల పైన. వైసిపి కౌన్సిలర్ కోట నాయక్ లు అడిగినా ,మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్స్ నిర్వహణ .రోడ్లు మరమ్మత్తులు.డ్రెయిన్ లు శానిటేషన్ .విధి లైట్లు ఏర్పాటు.కుక్కల నియంత్రణ పై కౌన్సిల్ సభ్యులు అడిగినా ప్రశ్నలకు.డి ఈ ఈ వెంకట రమణ. అర్వో మొహిద్దిన్ అర్ ఐ లు దావుద్ .జమీర్. ఖాదర్.ఏఈ లు శ్రీనివాసరావు .జ్యోతి. శానటరీ ఇన్స్పెక్టర్ లు. ఇస్మాయిల్. శ్రీనివాసరావు . రమణ రావు ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ అధికారులు సమాధానాలు తెలిపారు.మొత్తానికి ఈ సమావేశంలో ఆక్రమణల తొలగింపు పై మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని.మున్సిపల్ అధికారులు స్పష్టత నిచ్చారు.

# ప్రజలు అప్రమత్తంగా సురక్షిత ప్రాంతాల్లో ఉండాలి...

## టీడీపీ పార్లమెంటరీ పార్టీ నేత లావు శ్రీకృష్ణదేవరాయలు



**చిలకలూరిపేట పెన్ పవర్ ప్రతినిధి ఆగస్టు 31:**

బంగాళాఖాతంలో వాయుగుండం వల్ల రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాలు నేపథ్యంలో.. ప్రజలు అప్రమత్తంగా, సురక్షిత ప్రాంతాల్లో ఉండాలని టిడిపి పార్లమెంటరీ పార్టీ నేత, నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు సూచించారు. వాయుగుండం తీరం దాటేప్పుడు వర్షాలు మరింత ఎక్కువ అయ్యే అవకాశం ఉన్నందున.. కొండ చరియలు విరిగిపడే, ముంపునకు గురయ్యే లోతట్టు ప్రాంతాల ప్రజలు సురక్షిత ప్రాంతాలకు తరలి వెళ్లాలని సూచించారు. చెరువులు, నదులు ఎక్కువగా పారే చోట ప్రజలు ప్రయాణం చేయవద్దు. విద్యుత్, నీటి పారుదల, రెవెన్యూ అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండి ఎప్పటికప్పుడు అవసరమైన సహాయక చర్యలు చేపట్టాలి. నాయకులు, కార్యకర్తలు ఈ విపత్కర పరిస్థితిలో ప్రజలకు తోడుగా నిలుస్తూ.. చేతనైన సాయాలు చేయాలని కోరుతున్నాను. మా ఆఫీస్ వైపు నుండి ఏ అవసరం ఉన్న మేము అందుబాటులో ఉంటాం.

ఏ సహాయం కావాలన్న ఈ క్రింది నెంబర్లకు ఫోన్ చేయండి..

**నరసరావుపేట :**

919849121352

91 76609 92306

918328306442

గుంటూరు :

9346643099

8333835555.

# పింఛన్ల పంపిణీ కార్యమంలో మండల పార్టీ అధ్యక్షులు గాలి మురళీ నాయుడు





**పెన్ పవర్ - శ్రీ కాళహస్తి.ఆగస్ట 31**

శ్రీకాళహస్తి నియోజకవర్గం, తొట్టంబేడు మండలం, కొనతనేరి,ఇలగనూరు పంచాయతీలో శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డి సూచనల మేరకు తొట్టంబేడు మండల అధ్యక్షుడు గాలి మురళి నాయుడు అధ్వర్యంలో ఫించన్ పంపిణీ చేసారు. గతంలో ఎప్పుడు లేని విధంగా ఒక రోజు ముందుగానే వృద్దులకు, వికలాంగులకు, వితంతువులకు పింఛన్లు పంపిణీ చేసిన ఘనత కూటమి ప్రభుత్వానికే దక్కిందని,గత ప్రభుత్వం సమయానికి పింఛన్లు అందించకుండా, ఆ నిధులను పక్కదారి పట్టించడమే కాకుండా, అర్హులైనలబ్ధిదారులకు పింఛన్ల ను ఆపివేసిన ఘనత జగన్ రెడ్డి కే దక్కిందని తెలిపారు. కూటమి ప్రభుత్వంలో పార్టీలకు అతీతంగా అర్హులైన వారందరికీ పింఛన్లు అందజేయడం జరుగుతోందని మండల పార్టీ అధ్యక్షులు గాలి మురళీ నాయుడు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది పల్లవి, ఆరీఫ్, మాజీ సర్పంచ్ మధు నాయుడు, కస్తూరయ్య తదితరులు పాల్గొన్న వారిలో ఉన్నారు.

# పింఛన్లపై దుష్ప్రచారం చేసినవాళ్లు తలలు ఎక్కడ పెట్టుకుంటారు ?

## జోరు వానలోను లబ్ధిదారులకు ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ చేసిన ప్రత్తిపాటి





**చిలకలూరిపేట పెన్ పవర్ ప్రతినిధి ఆగస్టు 31:**

కూటమి గెలిస్తే సంక్షేమం ఆగిపోతుంది, పెన్షన్లు రావంటూ తప్పుడు ప్రచారం చేసిన బ్లూ బ్యాచ్ వాళ్ళంతా ఇప్పుడు తలలు ఎక్కడ పెట్టుకుంటారని ప్రశ్నించారు మాజీమంత్రి, తెలుగుదేశం పార్టీ చిలకలూరిపేట ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు. అన్నమాట ప్రకారమే జులై-1 నుంచి రూ.4వేల పింఛను ఠంఛనుగా అందిస్తున్న ప్రభుత్వంపై ఇకనైనా నిందలు మానుకుని క్షమాపణలు చెబుతారా అని నిలదీశారాయన. సెప్టెంబర్-1 ఆదివారం కావడంతో ఆగస్టు 31నే పింఛను అందించమని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించడం, ఆ మేరకు సచివాలయ సిబ్బందితోనే స్వల్పవ్యవధిలో నే పింఛన్ల పంపిణీ పూర్తి చేయడం తమ ప్రభుత్వం చిత్తశుద్ధికి నిదర్శమన్నారాయన. చిలకలూరిపేట 34, 35వ వార్డులతోపాటు గంగన్నపాలెం, గోవిందపురంలో పలువురు లబ్ధిదారు లకు శనివారం ఎన్టీఆర్ భరోసా పింఛన్లను ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు పంపిణీ చేశారు. ఎడతెరిపి లేకుండా కుండపోతగా వర్షం కురుస్తున్నా లబ్ధిదారులకు పింఛను నగదు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఆయన రాష్ట్ర చరిత్రలో ఒకటో తేదీకి ముందుగానే పింఛన్లు పంపిణీ చేయడం ఇదే తొలిసారి అని తెలిపారు. ఈ సందర్భంగానే గ్రామాల్లో నెలకొన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పూర్తిస్థాయిలో మౌలిక సదుపాయాలు కల్పించేందుకు కృషి చేస్తామని వివరించారు. రాష్ట్రవ్యాప్తంగా 65.18 లక్షలమందికి ఎన్టీఆర్ భరోసా కింద పింఛన్లు పంపిణీ చేస్తున్నామని తెలిపారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు జులై 1న రూ.7 వేల చొప్పున ఇచ్చామని, ఇప్పుడు రూ.4 వేలు, రూ.6 వేలు, రూ.15 వేల చొప్పున లబ్ధిదారులకు ఇవ్వడం జరుగుతుందన్నారు. గత తెలుగుదేశం ప్రభుత్వంలో చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడే రూ.3 వేల పింఛన్ ఇచ్చామని, ఐదేళ్ల వైసీపీ ప్రభుత్వంలో జగన్పెంచింది కేవలం రూ.వెయ్యినని ఈ సందర్భంగా మరోసారి గుర్తు చేశారు ప్రత్తిపాటి. పేదలకు ఆర్థికఅండగా ఈ పింఛన్ల సొమ్ము ఎంతగానో దోహదపడుతుందని, ప్రతిఇంటిలో ఇప్పుడు అవసరాలకు డబ్బులు ఉంటున్నాయన్నారు. అర్హత ఉన్న లబ్ధిదారులకు నెలనెలా డబ్బులు వస్తున్నాయని సంతోషం వ్యక్తం చేశారు. అలానే అర్హత ఉండి పింఛన్ రానివారికి, అర్హత ఉండి కార్డు లేనివారికి త్వరలో సీఎం చంద్రబాబు ప్రకటించే అవకాశం ఉందన్నారు. అర్హత కలిగి పింఛన్లు రానివారితో పాటు గత వైసీపీ ప్రభుత్వం తొలగించిన వారు ఉంటే వీలైనంత త్వరలోనే ప్రకటన వస్తుందన్నారు. సీఎం చంద్రబాబు ఏరోజు ప్రకటిస్తే ఆరోజు అర్హత ఉన్నవారితో పాటు మంచాన పడినవారికి కూడా పింఛన్లు మంజూరు చేస్తామన్నారు ఎమ్మెల్యే ప్రత్తిపాటి.



# జగన్ పాలనతో జాతీయ స్థాయిలో దిగజారిన రాష్ట్ర పరువు

### ముంబాయినటిపై వేదింపులపై వైసీపీ నేతలు సమాధానం చెప్పాలి

### జనసేన పార్టీ సెంట్రెల్ ఆంధ్ర కో-కన్వీనర్ పెంటేల బాలాజి



**చిలకలూరిపేట పెన్ పవర్ ప్రతినిధి ఆగస్టు 31:**

అరాచకాలు, అవినీతి, అక్రమాలతో సాగిన జగన్ పాలనతో రాష్ట్ర పరువు జాతీయ స్థాయిలో దిగజారిపోయిందని జనసేన పార్టీ సెంట్రెల్ ఆంధ్ర కో-కన్వీనర్ పెంటేల బాలాజి ఆరోపించారు. శనివారం ఆయన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో బాలాజి మాట్లాడుతూ అప్పటి సీఎం జగన్ ఆదేశాల మేరకు ప్రభుత్వ సలహాదారుడి పర్యవేక్షణలో సాక్షాత్తూ ఐపీఎస్ అధికారులే తనను అక్రమంగా, అనైతికంగా చిత్రహింసలకు గురిచేశారని బాధితురాలు ముంబై నటి కాదంబరి జెత్వానీ ఆరోపిస్తోందన్నారు. నాటి ప్రభుత్వంలోని పెద్దలు, అధికారులు కలసి తన సొంత మనుషులను కాపాడుకోవడం కోసం ఓ మహిళను బలి చేశారని మండి పడ్డారు. మహిళలకు జరిగిన అన్యాయాన్ని బాధ్యత గల మీడియా ప్రజల్లోకి తీసుకెళితే ఎల్లో రాతలంటూ గగ్గోలు పెడుతున్నారని పేర్కొన్నారు.

**ముంబాయినటిపై వేదింపులపై వైసీపీ నేతలు సమాధానం చెప్పాలి...:** పోలీస్ వ్యవస్థ గౌరవానికే మచ్చ తెచ్చే విధంగా ఉన్న ఆరోపణల్లో వాస్తవాలు నిర్ధారణ అయితే బాధ్యులు ఏస్థాయి వారైనా కఠిన చర్యలు తీసుకోవాలని బాలాజి కోరారు. . మిత్రుడు సజ్జన్ జిందాల్కు సహాయ పడేందుకు నాటి జగన్ సర్కారు ఆడించిన డ్రామాలో అసలు విషయం బట్టబయలైందని, . ఎక్కడో ముంబైలో వైద్యురాలు, సినిమాల్లో నటించే జత్వానీ ఎన్టీఆర్ జిల్లాఇబ్రహీంపట్నం సమీపంలో వైసీపీ నేత కు భూముల్ని దౌర్జన్యంగా తన పేరిట రాయించుకున్నారని అల్లిన కథ పూర్తి కట్టుకథగా తేల్చారన్నారు. . నాడు వైసీపీ పెద్దలు వేసిన స్కెచ్ను నిజమని నిరూపించేందుకు పోలీసుఅధికారులు అత్యుత్సాహం చూపారని, ఎస్పీ స్థాయి అధికారి ముంబై వెళ్లి ఓ మహిళపై ప్రతాపం చూపారని తెలిందన్నారు. సజ్జన్ జిందాల్ను రేప్ కేసు నుంచి రక్షించడం కోసం జత్వానీ కుటుంబాన్ని వేధింపులకు గురిచేశారని ఆరోపించారు. ఒక రాష్ట్ర ప్రభుత్వం మహిళతో వ్యవహరించాల్సిన తీరు ఇదేనా అనే ప్రశ్నకు నాటి వైసీపీ ప్రభుత్వంలోని పెద్దలు సమాధానంచెప్పాలని బాలాజి డిమాండ్ చేశారు.

# ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీని చేసిన శ్రీ కాళహస్తి తెదేపా పట్టణ అధ్యక్షుడు జి. విజయకుమార్







**పెన్ పవర్ - శ్రీ కాళహస్తి.ఆగష్టు,31**
రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సంక్షేమ పాలనకు దిశగా ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పెన్షన్లను అర్హులైన లబ్ధిదారులకు పంపిణీ చేసి పేద వారికి ఆసరాగా నిలుస్తోందని, ఎక్కడ చూసినా అధికారులు లబ్ధిదారుల ఇంటి వద్దకే వచ్చి ఉదయాన్నే పెన్షన్లు తమకు ఇస్తున్నారని ప్రభుత్వం పట్ల పెన్షన్ లబ్ధిదారులు సంతోషం వ్యక్తం చేస్తున్నారని శ్రీ కాళహస్తి పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు జి. విజయకుమార్ నాయుడు పేర్కొన్నారు. స్తానికి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి అదేశాల మేరకు శనివారం ఉదయం పట్టణంలోని 7,26,27 వ వార్డులలో ఫించన్ లబ్ధిదారులకు ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ చేసారు. లబ్ధిదారులతో ఆప్యాయంగా మాట్లాడి సచివాలయ సిబ్బంది పెన్షన్లను లబ్ధిదారుల ఇంటి వద్దకే వచ్చి పంపిణీ చేస్తున్నారా అని ఆరా తీశారు. ఈ సందర్భంగా పలువురు లబ్ధిదారులు మాట్లాడుతూ సచివాలయ సిబ్బంది ఉదయాన్నే వారి ఇంటి వద్దకే వచ్చి ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పెన్షన్లను పంపిణీ చేస్తున్నారని ఆయనకు తెలిపారు. అనంతరం జి. విజయకుమార్ మాట్లాడుతూ రేపు ఆదివారం సెలవు రోజు కావడంతో ముఖ్యమంత్రి అదేశాల మేరకు ఒక రోజు ముందుగానే లబ్ధిదారులకు ఫించన్ అందించాలని శనివారం నాడు రాష్ట్ర వ్యాప్తంగా ఫించన్ పంపిణీ చేయడం జరుగుతోందని తెలిపారు. రాష్ట్ర ఖజానా లోటు బడ్జెట్లో ఉన్నా అనుభవం కలిగిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సూపర్ సిక్స్ ద్వారా ఇచ్చిన హామీ మేరకు ఫించన్ మూడు వేలనుంచి నాలుగు వేలకు పెంచి ఇవ్వడం జరుగుతోందని ప్రతి నెల సుమారుగా రెండువేల కోట్ల రూపాయలకు పైగా ఆవ్వతాతలకు, వికలాంగుల, వింతతువులకు ఫించన్ అందించడం జరుగుతోందని అన్నారు. నాడు ఎన్నికల ముందు వాలంటీర్లు లేకపోతే ఫించన్ పంపిణీ చెయ్యలేరని మాయ మాటలు చెప్పి ఫించన్ లబ్దిదారులను బయభ్రాంతులకు గురిచేసారు. అయితే చంద్రబాబునాయుడు ప్రభుత్వం వచ్చాకా వాలంటీర్ల లేకుండానే లబ్ధిదారులకు ఇంటి వద్దనే సచివాలయ సిబ్బంది ద్వారా ఫించన్ అందించడం జరుగుతోందని తెలిపారు. రానున్న రోజుల్లో కుటమి ప్రభుత్వం ప్రకటించిన హామీలు అన్ని అమలు చెయ్యడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ పాలకమండలి సభ్యులు గురప్ప శెట్టి,పట్టణ యువత అధ్యక్షుడు అద్దంకి హేమంత రాయల్,వార్డు ఇంచార్జలు అనిత,శాంతమ్మ మరియు గుత్తా విజయకుమార్ నాయుడు, నింద్రా సూధకర్,ప్రకాష్ తెదేపా నాయకులు కార్యకర్తలు, సచువాలయ అధికారులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కావ్య ఆదేశాలతో 20 వార్డులో పెన్షన్ పంపిణీ చేసిన తిరువీధి ప్రసాద్



**కావలి పెన్ పవర్ ఆగష్టు 31**
కావలి పట్టణంలో సెప్టెంబర్ 1న ఆదివారం కావడంతో ఆరోజు సెలవు దినము కనుక రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఒకరోజు ముందుగానే అవ్వ, తాతలకు, వితంతులకు పెన్షన్ పంపిణీ చేయాలని మంచి ఉద్దేశంతో అవకాశాన్ని కల్పించడంతో రాష్ట్రంలోనే ఒకరోజు ముందుగానే పండుగ వాతావరణం నెలకొంది. కావలి నియోజకవర్గం లో 20వ వార్డులో శాసనసభ్యులు కావ్య కృష్ణారెడ్డి ఆదేశాల మేరకు తిరివీధి ప్రసాద్ వర్షం జోరుగా పడుతున్నప్పటికీ కూడా ఉదయం 6 గంటల నుంచి అర్హులైన ప్రతి గృహానికి వెళ్లి సిబ్బందితో కలిసి పెన్షన్ పంపిణీ చేయడం జరిగింది. అర్హులైన ప్రతి ఒక్క లబ్ధిదారులు ఎంతో సంతోషంతో, ఆనందంతో రాష్ట్ర ప్రభుత్వానికి కావలి నియోజకవర్గ శాసనసభ్యులకు రుణపడి ఉంటామని తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వార్డు నాయకులు, కార్యకర్తలు, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## ఫించన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ వైస్ చైర్మన్ మిన్నల రవి

**పెన్ పవర్ - శ్రీ కాళహస్తి.ఆగష్ట 31**
తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ఎన్నికలలో ఇచ్చిన హామీ మేరకు ఎన్టీఆర్ భరోసా పెన్షన్ 4000 వేలు రూపాయలు ఇస్తున్న సందర్భంగా శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డి సూచనల మేరకు 5,8 వ వార్డుల నందు పెన్షన్ పంపిని కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ మిన్నల్.రవి,తిరుపతి పార్లమెంట్ ఎస్టీ సెల్ అధ్యక్షులు యం సుబ్బయ్య అధ్వర్యంలో లబ్ధిదారులకు ఫించన్ పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో యూత్ వైస్ ప్రెసిడెంట్ యం బాలు 89,90 వ బూత్ బి.ఎల్.ఓ లు సుజాత మరియు కె.సుబ్బు సచివాలయ సిబ్బంది అధికారులు పాల్గొన్నారు.




# గడువు కంటే ముందుగా సామాజిక పింఛన్ల పంపిణీ చారిత్రాత్మకం

### -తెదేపా నాయకులు కటారి ఢిల్లీ నాయుడు



**పెన్ పవర్ - పిచ్చాటూరు, ఆగష్ట 31**
తిరుపతి జిల్లా పిచ్చాటూరు మండలంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఇళంగోవన్ రెడ్డి అదేశాల మేరకు పిచ్చాటూరు పంచాయతీలో సచివాలయం సిబ్బందితో కలిసి ఉదయం 6 గంటలకు తెదేపా నాయకులు కటారి ఢిల్లీ నాయుడు పింఛన్ల పంపిణీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సెప్టెంబర్ ఒకటవ తేదీన ఆదివారం అయినందున ముందు రోజే సచివాలయం సిబ్బందితో కలిసి తెలుగుదేశం పార్టీ నాయకులందరూ పింఛన్లు పంపిణీలో పాల్గొనాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నిర్ణయించడం హర్షణీయమని చెప్పారు. రాష్ట్ర చరిత్రలో ఎన్నడూ జరగని విధంగా గడువు కంటే ముందుగా సామాజిక పింఛన్ల పంపిణీ చారిత్రాత్మకమని అభిప్రాయపడ్డారు, గతంలో జగన్రెడ్డి ప్రభుత్వంలో పింఛన్లను పంపిణీ చేయాల్సిన ఒకటవ తేదీ ఆదివారం వస్తే పింఛన్లను ప్రక్క రోజు గాని 3 వ తేదీ గానీ పంపిణీ చేశావారని అలాంటిది ఆదివారం రోజు ప్రభుత్వ సిబ్బందికి కూడా ఇబ్బంది లేకుండా 31 వ తేదీనే పింఛన్ల పంపిణీ పూర్తి చేసిన ఘనత నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని ఎన్డీయే ప్రభుత్వానికే దక్కిందన్నారు, 2024 ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ జనసేన బీజేపీ ల కూటమి హామీ ఇచ్చినట్టుగా అప్పటి వరకూ ముడు వేలు ఉన్న పింఛను సొమ్మును నాలుగు వేల రూపాయలకు ఏప్రెల్ నుంచే నాలుగు వేలు గా చేస్తామన్న వాగ్ధానం మేరకు కూటమి ప్రభుత్వంలో జులై ఒకటో తేదీన ఏప్రెల్ నుండి బకాయితో కలిపి ఏడు వేలు రూపాయలు ,వికలాంగుల పింఛన్ల ను రెట్టింపు చేసి మూడు నుండి ఆరువేలు గా చేసి పంపిణీ చేసి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మాట నిలబెట్టుకున్నారన్నారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు మురాజ్, పంచాయతీకి సెక్రటరీ రాధికా,వినోద సచివాలయ సిబ్బంది, నాయకులు పాల్గొన్నారు.



## మంత్రి నారా లోకేష్‌తో సమావేశం అయిన రాష్ట్ర స్వర్ణకార సంఘం సభ్యులు



**గాజువాక : పెన్ పవర్, ఆగస్టు 31**
విశాఖపట్నం విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ మంత్రి నారా లోకేష్ తో ఆంధ్ర ప్రదేశ్ స్వర్ణకార సంఘం అధ్యక్షుడు కర్రి వేణు మాధవ్ ఆదేశానుసారం గాజువాక శాసనసభ్యుడు ఆంధ్రప్రదేశ్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు ద్వారా రాష్ట్ర సంఘం పి ఆర్ ఓ గుంటపల్లి ప్రసాద్ బేటి అయ్యారు. ఈ సందర్భంగా స్వర్ణకారుల కార్పొరేషన్లు కోసం రాష్ట్రంలో 8 లక్షల మంది స్వర్ణ కుటుంబాలు ఆధారపడిన స్వర్ణకారుల కోసం ప్రత్యేకంగా కార్పొరేషన్ ఏర్పాటు చేస్తాను అని ఎన్నికల ముందు ఇచ్చిన హామీని అమలు చేయవలసిందిగా విజ్ఞప్తి చేశారు. దీనికి మంత్రి నారా లోకేష్ స్పందిస్తూ ఈ కార్యక్రమం త్వరలోనే మొదలవుతుందని స్వర్ణకారుల అభివృద్ధి కోసం కట్టుబడి ఉన్నామని అన్నారు. స్వర్ మంత్రి లోకేష్ కి రాష్ట్ర స్వర్ణకారుల సంఘం తరఫున అభినందనలు తెలియజేశారు.

## మంత్రి లోకేష్‌ని కలిసిన కార్పొరేటర్ నరసింహ పాత్రుడు



**గాజువాక, పెన్ పవర్ ఆగస్టు 31**
విశాఖ పర్యటనకు వచ్చిన రాష్ట్ర ఐటీ,విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ ను 65 వ వార్డు కార్పొరేటర్ బొడ్డు నరసింహ పాత్రుడు మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. వార్డులో జరుగుతున్న, జరిగిన అభివృద్ధి కార్యక్రమాలను మంత్రికి వివరించారు.ఇటీవల తెదేపాలో చేరిన కార్పొరేటర్లందరినీ ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు లోకేష్ కు పరిచయం చేసారు.

## శ్రావణమాసం ఆఖరి శనివారం స్వామి సన్నిధిలో భారీ అన్న సమారాధన





**గాజువాక: పెన్ పవర్, ఆగస్టు 31**
జీవీఎంసీ పరిధి 65 అవార్డు వాంబే కాలనీ కొండపై వెలసిన శ్రీదేవి భూదేవి సమేత వైకుంఠ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఆలయ ధర్మకర్త మంత్రి మంజుల, సత్యనారాయణ దంపతుల ఆధ్వర్యంలో ఆలయ చైర్మన్ దొడ్డి రమణ, సంతోషి కుమారి దంపతుల నేతృత్వంలో శ్రావణమాసం ఆఖరి శనివారం సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరంఆలయ సేవకులు గరికి కోటేశ్వరరావు పుట్టినరోజు సందర్భంగా వారి ఆర్థిక సహాయంతో అన్న సమారాధనను జరిపించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న. ముఖ్య అతిధులు మాట్లాడుతూ స్వామివారి కరుణాకటాక్షాలు మనందరిపై ఉండాలని కోరుకుంటున్నామని అన్నారు. ఆలయ అభివృద్ధి కోసం విరాళాలు ఇచ్చే దాతలు ఆలయ కమిటీ వారిని సంప్రదించవలసిందిగా కోరడమైనది. ఈ కార్యక్రమంలో గరికి రామలక్ష్మి, ఈశ్వర రావు, నానాజీ, పందూరి రామారావు,పండురి సత్యవతి, గౌరుసు రామలక్ష్మి,ఉషారాణి, హిమజ, భవాని, బొబ్బిలి స్వాతి, వెంకటలక్ష్మి, ఈశ్వరమ్మ, సావిత్రమ్మ,నాగమణి, అరుణ, చిన్నమ్మలు, ఎం లక్ష్మి, పద్మావతి, కృష్ణవేణి, కనక, మంగ, సంతోష్, బండారు వరలక్ష్మి, కే భవాని, కొవిరి జానకి, తదితరులు పాల్గొన్నారు.

## ఈరోజు ముందుగా ఇచ్చిన ఎన్టీఆర్ భరోసా పెన్షన్ లు సీఎం కు ధన్యవాదాలు

### -అరకు పార్లమెంటు బీసీ సెల్ ఉపాధ్యక్షుడు నాగభూషణం

**చింతపల్లి ఆగస్టు 31 పెన్ పవర్**
ఈరోజు ఇచ్చిన ఎన్టీఆర్ భరోసా పెన్షన్స్ లో సచివాలయం సిబ్బందితో కలసి లబ్ధిదారులకు పెన్షన్ ఇస్తున్న అరకు పార్లమెంటు బీసీ సెల్ ఉపాధ్యక్షుడు నాగభూషణం బూత్ కన్వీనర్ దూళి రామకృష్ణ బూత్ కన్వీనర్ గోవింద్ బేత నూక రత్నం పాల్గొనడం జరిగింది ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి గౌరవ ముఖ్యమంత్రి గారికి పెన్షన్ దారులందరూ నెలకు ఒకరోజు ముందుగా పెన్షన్ ఇచ్చినందుకు గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారికి పెన్షన్ దారులు అందరూ ధన్యవాదాలు తెలపడం జరిగింది మళ్లీ ఇన్నాళ్లకు రామరాజ్యం వచ్చిందని హర్షం వ్యక్తం చేశారు జయహో చంద్రన్న నినాదాలతో ప్రజలందరూ పులకరించిపోయారు.

